

TGTEL/26/A2394

# ప్రజాక్షేత్రం

PRAJA KSHETRAM

ప్రతీ క్షణం.. ప్రజల పక్షం

సంపుటి: 02 | సంచిక: 278 | హైదరాబాద్ | సోమవారం | 16-03-2026 | పేజీలు: 08




## అమెరికా–ఇజ్రాయెల్ నౌకలకే ఆంక్షలు

హర్మూజ్ జలసంధి అన్ని దేశాలకు తెరిచే ఉంది

ఇరాన్ విదేశాంగ మంత్రి కీలక ప్రకటన

వ్యూహాత్మక సముద్ర మార్గంగా హర్మూజ్

భద్రతా ఆందోళనలతో కొన్ని కంపెనీల వెనుకంజ

హర్మూజ్ పై ట్రంప్ వ్యాఖ్యలతో తీవ్ర ఆందోళన

ప్రపంచ చమురు సరఫరాలో కీలకంగా హర్మూజ్

ఇరాన్ వద్ద 60 శాతం శుద్ధి చేసిన భానీ యురేనియం

**నేషనల్‌బ్యూరో, (ప్రజాక్షేత్రం):**

ప్రపంచ చమురు రవాణాకు అత్యంత కీలకంగా భావించే హర్మూజ్ జలసంధి పరిస్థితులపై ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చి కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతం ఈ సముద్ర మార్గం పూర్తిగా మూసివేయలేదని, అయితే అమెరికా మరియు ఇజ్రాయెల్‌కు చెందిన నౌకలపై మాత్రమే పరిమితులు అమలు చేస్తున్నామని ఆయన వెల్లడించారు. ఇతర దేశాలకు చెందిన వాణిజ్య నౌకలు, చమురు ట్యాంకర్లు

..మిగతా 2లో

# ఐదు రాష్ట్రాల్లో ఎన్నికల నగారా!



ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసిన ఈసీ

ఏప్రిల్‌లో పోలింగ్, మే 4న ఫలితాలు

జాబితాలో బెంగాల్, తమిళనాడు, కేరళ, అసోం, పుదుచ్చేరి

బెంగాల్‌లో రెండు దశల్లో పోలింగ్

మిగతా రాష్ట్రాల్లో ఒక్క దశలోనే ఎన్నికలు

ఓటు హక్కు వినియోగించుకోనున్న 17.4 కోట్ల ఓటర్లు

దేశవ్యాప్తంగా 2.19 లక్షల పోలింగ్ కేంద్రాల ఏర్పాటు

ఎన్నికల విధుల్లో పాల్గొననున్న 25 లక్షల సిబ్బంది

షెడ్యూల్ విడుదలతో అమల్లోకి వచ్చిన ఎన్నికల కోడ్

**నేషనల్‌బ్యూరో, (ప్రజాక్షేత్రం):**

దేశంలో మరోసారి ఎన్నికల హడావుడి మొదలైంది. ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్‌ను కేంద్ర ఎన్నికల సంఘం అధికారికంగా ప్రకటించింది. పశ్చిమ బెంగాల్, తమిళనాడు, కేరళ, అసోం రాష్ట్రాలతో పాటు కేంద్రపాలిత ప్రాంతమైన పుదుచ్చేరికి సంబంధించిన అసెంబ్లీ ఎన్నికల తేదీలను వెల్లడించింది. ఈ ఎన్నికలు ఏప్రిల్ నెలలో జరగనున్నాయి. అన్ని రాష్ట్రాల ఓట్ల లెక్కింపు మాత్రం మే 4న ఒకే రోజున నిర్వహించనున్నారు.న్యూఢిల్లీలో ఆదివారం సాయంత్రం నిర్వహించిన మీడియా సమావేశంలో ఎన్నికల షెడ్యూల్‌ను వెల్లడించారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్, ఎన్నికల కమిషనర్లు సుఖ్‌బీర్ సింగ్ సంధూ, వివేక్ జోషి పాల్గొన్నారు. ఎన్నికలు నిష్పాక్షికంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు పూర్తిచేశామని వారు తెలిపారు.

ఈ ఐదు రాష్ట్రాల్లో మొత్తం 824 అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయి. ఎన్నికల ప్రక్రియలో దాదాపు 17.4 కోట్ల మంది ఓటర్లు పాల్గొననున్నారు. ఓటర్లకు సౌకర్యంగా ఉండేలా దేశవ్యాప్తంగా 2.19 లక్షల పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు ఎన్నికల సంఘం తెలిపింది. అలాగే ఎన్నికల నిర్వహణ కోసం సుమారు 25 లక్షల మంది సిబ్బంది విధుల్లో పాల్గొంటారని వెల్లడించింది.ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన వెంటనే ఆయా రాష్ట్రాల్లో ఎన్నికల ప్రవర్తన నియమావళి అమల్లోకి వచ్చింది. దీనిని సాధారణంగా ఎన్నికల కోడ్‌గా పిలుస్తారు. ఈ నియమాలు ఎన్నికల ఫలితాలు ప్రకటించే వరకు

..మిగతా 2లో

## దేశ ప్రతిష్టకు భంగం కలిగిస్తున్న కాంగ్రెస్



ఏఐ సదస్సు వద్ద నిరసనలు సిగ్గుచేటు

కేంద్ర హోం మంత్రి అమిత్ షా విమర్శలు

రాహుల్ దేశాన్ని కించపరుస్తున్నారని ఆరోపణలు

అంతర్జాతీయ వేదికలపై రాజకీయం సరికాదని హితవు

ప్రజాక్షేత్రంలో బీజేపీని ఎదుర్కోవాలని సవాల్

అసోంలో ఆరోగ్య రంగ అభివృద్ధిపై ప్రశంసలు

మెడికల్ కాలేజీలు, ఆస్పత్రుల పనులకు శ్రీకారం

అసోంను వైద్య రంగంలో అగ్రగామిగా నిలుపుతామని హామీ

03

## మూసీ ప్రాజెక్టుపై డీపీఆర్ విడుదల చేయాలి



జాగృతి అధ్యక్షురాలు కవిత డిమాండ్

ప్రపంచ బ్యాంక్‌కు భూములు అప్పగించే కుట్ర

పూర్తి డీపీఆర్ ఎందుకు బయటపెట్టడం లేదు?

ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో ఆరోపణలు

ఖర్చు అంచనాల పెంపుపై అనుమానాలు

హైడ్రా చర్యలపై తీవ్ర విమర్శలు

ప్రభుత్వంపై పరువు నష్టం దావా వేస్తానని హెచ్చరిక

**హైదరాబాద్, (ప్రజాక్షేత్రం):**

మూసీ నది పునరుద్ధరణ ప్రాజెక్టు, హైడ్రా చర్యలపై తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత తీవ్ర విమర్శలు గుప్పించారు. తెలంగాణ ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలపై అనేక అనుమానాలు ఉన్నాయని ఆమె పేర్కొన్నారు. ముఖ్యంగా మూసీ పరివాహక ప్రాంతానికి సంబంధించిన భూముల విషయంలో పారదర్శకత లేదని ఆరోపించారు. ఈ భూములను ప్రపంచ బ్యాంక్‌కు అప్పగించే ప్రయత్నం జరుగుతోందని ఆమె ఆరోపించారు. ఈ అంశంపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని ఆమె డిమాండ్ చేశారు.

హైదరాబాద్‌లోని తెలంగాణ జాగృతి కార్యాలయంలో ఆదివారం మీడియాతో మాట్లాడిన కవిత, మూసీ ప్రాజెక్టుకు సంబంధించిన పలు అంశాలను ప్రస్తావించారు. ఇప్పటివరకు ఈ ప్రాజెక్టుకు సంబంధించిన పూర్తి డీపీఆర్ (డీటెయిల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్)ను ప్రభుత్వం ఎందుకు విడుదల చేయలేదని ఆమె ప్రశ్నించారు. ప్రాజెక్టు మొదటి దశకు సంబంధించిన వివరాలను మాత్రమే ప్రభుత్వం చూపిందని, కానీ మొత్తం ప్రాజెక్టుకు సంబంధించిన పూర్తి సమాచారం ఇవ్వలేదని ఆమె అన్నారు. ఇది ప్రజల నుంచి నిజాలను దాచే ప్రయత్నంగా కనిపిస్తోందని కవిత వ్యాఖ్యానించారు. మూసీ పునరుద్ధరణ ప్రాజెక్టు ఖర్చుల విషయంలో కూడా అనేక సందేహాలు ఉన్నాయని ఆమె పేర్కొన్నారు. మొదట ప్రభుత్వం విడుదల చేసిన ప్రీ ఫీజిబిలిటీ

..మిగతా 2లో

## కేటీఆర్ డ్రగ్స్ టెస్ట్‌కు సిద్ధమా?

ఫామ్ హౌస్ డ్రగ్స్ ఘటనపై కాంగ్రెస్ విమర్శలు

కేటీఆర్ సమాధానం చెప్పాలని డిమాండ్

డ్రగ్స్ పరీక్షలకు సిద్ధం కావాలన్న నేతలు

అసెంబ్లీ సభ్యులందరికీ పరీక్షల నిర్వహిద్దామని పిలుపు

బీఆర్ఎస్ పాలనలో డ్రగ్స్ సంస్కృతి పెరిగిందని ఆరోపణ

డ్రగ్స్ రహిత తెలంగాణకు కట్టుబడి ఉన్నామని వెల్లడి

### కేటీఆర్‌కు టీపీసీసీ చీఫ్ మహేశ్ సవాల్

**హైదరాబాద్, (ప్రజాక్షేత్రం):**

మొయినాబాద్‌లో వెలుగుచూసిన ఫామ్ హౌస్ డ్రగ్స్ కేసు తెలంగాణ

..మిగతా 2లో



## డ్రగ్స్ టెస్టుకు నేను సిద్ధం...

### కాంగ్రెస్ సవాల్ స్వీకరించిన కేటీఆర్

**హైదరాబాద్, (ప్రజాక్షేత్రం):**

బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తాను డ్రగ్స్ టెస్టుకు సిద్ధంగా ఉన్నానని ఆదివారం ప్రకటించారు. మొయినాబాద్ ఫామ్‌హౌస్‌లో జరిగిన డ్రగ్స్ పార్టీ వ్యవహారంలో కాంగ్రెస్ నేతలు విసిరిన సవాల్‌ను ఆయన స్వీకరించారు. డ్రగ్స్ వాడేవారు ఎవరైనా, ఏ పార్టీకి చెందినవారైనా చట్ట ప్రకారం కఠినంగా శిక్షించాలని స్పష్టం చేశారు. "ఏ టెస్టుకైనా నేను సిద్ధమని ఇప్పటికే చాలాసార్లు చెప్పాను. అన్ని రాజకీయ పార్టీలకు చెందిన

..మిగతా 2లో



## నెతన్యాహు మృతి వదంతులు

ఇజ్రాయెల్ ప్రధాని కార్యాలయం కీలక ప్రకటన

సోషల్ మీడియాలో వైరల్‌గా మారిన వీడియో

వీడియోలో నెతన్యాహుకు ఆరు వేళ్లు

ఏఐ వీడియో అంటూ సోషల్ మీడియాలో చర్చలు

“బీబీ ఎక్కడ?” అంటూ అంతర్జాతీయ వ్యాఖ్యాత ప్రశ్న

వదంతులను ఖండించిన నెతన్యాహు కార్యాలయం

కెమెరా కోణం వల్లే అలా జరగవచ్చిన వివరణ



03

## డ్రగ్స్ పార్టీలో ఆరుగురికి పాజిటివ్

మొయినాబాద్ ఫామ్ హౌస్‌లో డ్రగ్స్ పార్టీ కలకలం


కీలకంగా మారిన మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి

ఈగల్ టీం, ఎస్‌వోటీ, స్థానిక పోలీసుల ఆపరేషన్

పార్టీ సమయంలో తుపాకీతో ఓ వ్యాపారి కాల్పులు

డ్రగ్స్ టెస్టుల్లో మాజీ ఎమ్మెల్యే సహా ఆరుగురికి పాజిటివ్

పాజిటివ్ వచ్చిన వారిలో టీడీపీ ఎంపీ మహేశ్ కుమార్



**హైదరాబాద్, (ప్రజాక్షేత్రం):**

హైదరాబాద్ నగర శివారులోని మొయినాబాద్ ప్రాంతంలో జరిగిన డ్రగ్స్ పార్టీ ఘటన తెలుగు రాష్ట్రాల్లో సంచలనం రేపుతోంది. తాండూరు మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి ఫామ్ హౌస్‌లో డ్రగ్స్, మద్యం పార్టీ జరుగుతున్నట్టు సమాచారం రావడంతో పోలీసులు దాడులు నిర్వహించారు. ఈ ఘటనలో పలువురు రాజకీయ, వ్యాపార రంగాలకు చెందిన వ్యక్తులు పోలీసులకు చిక్కారు. డ్రగ్స్ పరీక్షల్లో ఆరుగురికి పాజిటివ్ రావడం ఈ కేసును మరింత కీలకంగా మార్చింది. పోలీసుల

..మిగతా 3లో

## ఎన్నికల ముందు బెంగాల్ సీఎం కీలక నిర్ణయం

హిందూ పురోహితులు, ముస్లిం ముఅజ్జిన్‌లకు గౌరవ వేతనం

ఒక్కొక్కరికి అదనంగా రూ.500 పెంచుతున్నట్లు సీఎం ప్రకటన

మత సామరస్యం కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం

కొత్తగా వచ్చిన దరఖాస్తులన్నింటికీ ఆమోదం తెలిపిన ప్రభుత్వం

రాష్ట్ర ఉద్యోగులు, పెన్షనర్లకు డీఏ బకాయిలు చెల్లింపు ప్రకటన

మార్చి నుంచే డీఏ బకాయిలు అందజేస్తామని హామీ

ఎన్నికల షెడ్యూల్‌కు ముందు తీసుకున్న నిర్ణయాలపై రాజకీయ చర్చ



**హైదరాబాద్, (ప్రజాక్షేత్రం):**

పశ్చిమ బెంగాల్‌లో అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించబడకముందే ముఖ్యమంత్రి మమతా బెనర్జీ కీలక ప్రకటన చేశారు. రాష్ట్రంలోని హిందూ పురోహితులు మరియు ముస్లిం ముఅజ్జిన్‌లకు ప్రభుత్వం అందించే నెలవారీ గౌరవ వేతనాన్ని పెంచుతున్నట్లు ప్రకటించారు. ఒక్కొక్కరికి అదనంగా రూ.500 చొప్పున పెంచుతున్నట్లు

..మిగతా 3లో

# ఐదు రాష్ట్రాల్లో ఎన్నికల నగారా!



మొదటిపేజీ తరువాయి

అమల్లో ఉంటాయి. ప్రభుత్వాలు కొత్త పథకాలు ప్రకటించడం, భారీ నిధుల విడుదల వంటి నిర్ణయాలు ఈ సమయంలో తీసుకోలేవు.

ఈ ఎన్నికల్లో పశ్చిమ బెంగాల్‌లో రెండు దశల్లో పోలింగ్ నిర్వహించనున్నారు. మిగతా రాష్ట్రాలైన అసోం, తమిళనాడు, కేరళ, పుదుచ్చేరిల్లో మాత్రం ఒక్క దశలోనే ఎన్నికలు జరగనున్నాయి. పశ్చిమ బెంగాల్‌లో పెద్ద సంఖ్యలో నియోజకవర్గాలు ఉండటం, భద్రతా ఏర్పాట్లు వంటి కారణాలతో రెండు దశల్లో ఎన్నికలు నిర్వహించాలని ఎన్నికల సంఘం నిర్ణయించింది.అసోం రాష్ట్రంలో ఏప్రిల్ 9న పోలింగ్ జరుగుతుంది. అదే రోజు కేరళ, పుదుచ్చేరి రాష్ట్రాల్లో కూడా ఓటింగ్ నిర్వహించనున్నారు. తమిళనాడులో ఏప్రిల్ 23న ఎన్నికలు జరగనున్నాయి. పశ్చిమ బెంగాల్‌లో మొదటి దశ పోలింగ్ ఏప్రిల్ 23న జరుగుతుంది. రెండో దశ పోలింగ్ ఏప్రిల్ 29న నిర్వహించనున్నారు. ఈ రాష్ట్రాలన్నింటి ఓట్ల లెక్కింపు మే 4న జరగనుంది.

రాష్ట్రాల వారీగా ఓటర్ల సంఖ్య కూడా ఎన్నికల సంఘం వెల్లడించింది. అసోం రాష్ట్రంలో దాదాపు 2.50 కోట్ల మంది ఓటర్లు ఉన్నారు. పశ్చిమ బెంగాల్‌లో 6.44 కోట్ల మంది ఓటర్లు ఉన్నారు. తమిళనాడులో 5.67 కోట్ల మంది ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. కేరళలో 2.70 కోట్ల మంది ఓటర్లు ఉన్నారు. పుదుచ్చేరిలో సుమారు 9.44 లక్షల మంది ఓటర్లు నమోదు అయ్యారు.నియోజకవర్గాల పరంగా చూస్తే పశ్చిమ బెంగాల్‌లో 294 అసెంబ్లీ స్థానాలు ఉన్నాయి. తమిళనాడులో 234 స్థానాలు ఉన్నాయి. కేరళలో 140 అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయి. అసోంలో 126 స్థానాలు ఉన్నాయి. పుదుచ్చేరిలో 30 స్థానాలు ఉన్నాయి. ఈ అన్ని స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి.

ఎన్నికల నిర్వహణకు ముందు అన్ని రాష్ట్రాల్లో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను ఎన్నికల సంఘం పూర్తి చేసింది. కొత్తగా ఓటర్లుగా నమోదు కావాలనుకున్న వారికి అవకాశాలు కల్పించారు. అలాగే తప్పులు సరి చేయడం, పేర్లు తొలగించడం వంటి ప్రక్రియలను కూడా నిర్వహించారు.ఎన్నికల నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించేందుకు ఎన్నికల సంఘం ప్రతినిధులు ఇప్పటికే ఆయా రాష్ట్రాల్లో పర్యటించారు. జిల్లా స్థాయి అధికారులతో, భద్రతా విభాగాలతో సమావేశాలు నిర్వహించారు. జిల్లా ఎన్నికల అధికారులు, పోలీసు అధికారులు, ఐజీలు, డీఐజీలు వంటి ఉన్నతాధికారులతో చర్చలు జరిపారు.

అలాగే రాష్ట్రాల చీఫ్ ఎలక్టోరల్ అధికారులు, ముఖ్య కార్యదర్శులు, డీజీపీలు, ఇతర నోడల్ అధికారులతో కూడా సమావేశాలు నిర్వహించారు. ఎన్నికల నిర్వహణలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ముందుగానే చర్యలు తీసుకున్నామని ఎన్నికల సంఘం తెలిపింది.ఓటర్ల అవగాహన పెంచేందుకు కూడా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించామని జ్ఞానేశ్ కుమార్ తెలిపారు. యువ ఓటర్లను ప్రోత్సహించే కార్యక్రమాలు చేపట్టామని చెప్పారు. ఓటింగ్ శాతం పెంచడమే తమ ప్రధాన లక్ష్యమని ఆయన అన్నారు.

బీఎల్ఓలకు (బూత్ లెవల్ ఆఫీసర్లు) అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించినట్లు కూడా ఎన్నికల సంఘం పేర్కొంది. ఎన్నికల ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించడమే తమ లక్ష్యమని తెలిపింది. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ కూడా అదే ఉద్దేశంతో నిర్వహించామని వివరించింది.షెడ్యూల్ విడుదలకు ముందు రాజకీయ పార్టీలతో కూడా ఎన్నికల సంఘం సంప్రదింపులు జరిపింది. ఎన్నికల నిర్వహణపై వారి అభిప్రాయాలను స్వీకరించింది. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా అన్ని చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చింది.

ఇదిలా ఉండగా ఎన్నికల షెడ్యూల్ ఎప్పుడైనా ప్రకటించే అవకాశం ఉందని ముందుగానే అంచనా వేసిన రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పటికే కొన్ని నిర్ణయాలు తీసుకున్నాయి. ముఖ్యంగా సంక్షేమ పథకాల ప్రకటనలు, అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభం వంటి చర్యలను ముందుగానే చేపట్టాయి. అలాగే ఇప్పటికే అమలులో ఉన్న పథకాల కోసం నిధుల విడుదలపై కూడా నిర్ణయాలు తీసుకున్నాయి.ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన తర్వాత ప్రభుత్వాలు కొత్త పథకాలు ప్రకటించలేవు. అందుకే షెడ్యూల్ విడుదలకు ముందు పలు నిర్ణయాలు తీసుకున్నట్లు రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు.

మొత్తం మీద ఐదు రాష్ట్రాల్లో జరగబోయే ఈ అసెంబ్లీ ఎన్నికలు దేశ రాజకీయాల్లో కీలకంగా మారనున్నాయి. ముఖ్యంగా పశ్చిమ బెంగాల్, తమిళనాడు వంటి పెద్ద రాష్ట్రాల్లో జరిగే ఎన్నికలు జాతీయ రాజకీయాలపై కూడా ప్రభావం చూపే అవకాశం ఉందని రాజకీయ పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు.ఏప్రిల్‌లో జరిగే ఈ ఎన్నికల ఫలితాలు మే 4న వెలువడనున్నాయి. ఈ ఫలితాలు ఆయా రాష్ట్రాల్లో అధికార సమీకరణాలను నిర్ణయించనున్నాయి. దీంతో దేశవ్యాప్తంగా రాజకీయ పార్టీలు ఎన్నికల ప్రచారానికి సిద్ధమవుతున్నాయి. ఎన్నికల వేడి రాబోయే రోజుల్లో మరింత పెరగనుందని భావిస్తున్నారు.

# అమెరికా–ఇజ్రాయెల్ నౌకలకే ఆంక్షలు

మొదటిపేజీ తరువాయి

సాధారణంగానే ఈ మార్గం ద్వారా ప్రయాణిస్తున్నాయని ఆయన స్పష్టం చేశారు. ఈ ప్రకటనతో ఇటీవల ఈ ప్రాంతంలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులపై కొంత స్పష్టత ఏర్పడింది. ఒక అంతర్జాతీయ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో అరాగ్చీ మాట్లాడుతూ హర్మూజ్ జలసంధి ఇప్పటికీ అంతర్జాతీయ సముద్ర రవాణాకు అందుబాటులోనే ఉందని చెప్పారు. ప్రపంచంలోని అనేక దేశాలకు చెందిన వాణిజ్య నౌకలు ఇప్పటికీ అదే మార్గం ద్వారా ప్రయాణిస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా చమురు రవాణా చేసే ట్యాంకర్లు కూడా ఈ మార్గాన్ని ఉపయోగిస్తున్నాయని వివరించారు. కాబట్టి ప్రపంచానికి ఇంధన సరఫరా పూర్తిగా నిలిచిపోయిందనే ప్రచారం సరైంది కాదని ఆయన అన్నారు. అయితే ప్రస్తుతం ప్రాంతంలో భద్రతా పరిస్థితులపై ఉన్న అనిశ్చితి కారణంగా కొన్ని అంతర్జాతీయ షిప్పింగ్ సంస్థలు ఈ మార్గాన్ని ఉపయోగించేందుకు వెనుకంజ వేస్తున్నాయని అరాగ్చీ తెలిపారు. ఇది ఇరాన్ ప్రభుత్వం తీసుకున్న చర్యల వల్ల కాదని ఆయన స్పష్టం చేశారు. ప్రాంతంలో పెరిగిన ఉద్రిక్తతలు, భవిష్యత్తు పరిస్థితులపై ఉన్న సందేహాల కారణంగానే కొన్ని దేశాల నౌకలు ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషిస్తున్నాయని చెప్పారు. అయినప్పటికీ హర్మూజ్ జలసంధి పూర్తిగా మూసివేయబడిందనే అభిప్రాయం తప్పుదోవ పట్టించేదేనని ఆయన అన్నారు.

ప్రస్తుతం పర్షియన్ గల్ఫ్ ప్రాంతంలో పెరుగుతున్న ఉద్రిక్తతల నేపథ్యంలో ఈ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. ఇటీవల అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యలతో హర్మూజ్ జలసంధి మళ్లీ అంతర్జాతీయ చర్చకు వచ్చింది. ఈ సముద్ర మార్గంలో ఏర్పడుతున్న అడ్డంకుల వల్ల అనేక దేశాలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని ట్రంప్ పేర్కొన్నారు. ముఖ్యంగా ఆసియా మరియు యూరప్‌కు చెందిన అనేక దేశాలు ఈ మార్గంపై ఆధారపడి ఉన్నాయని ఆయన చెప్పారు.ట్రంప్ వ్యాఖ్యల ప్రకారం చైనా, ఫ్రాన్స్, జపాన్, దక్షిణ కొరియా, బ్రిటన్ వంటి ప్రధాన ఆర్థిక వ్యవస్థలు ఈ సముద్ర మార్గం ద్వారా వచ్చే చమురు సరఫరాపై ఆధారపడి ఉంటాయి. పర్షియన్ గల్ఫ్ ప్రాంతంలో ఉత్పత్తి అయ్యే చమురు ప్రపంచ మార్కెట్లకు చేరడానికి ప్రధానంగా హర్మూజ్ జలసంధి మార్గాన్నే ఉపయోగిస్తారు. ప్రపంచ చమురు సరఫరాలో గణనీయమైన భాగం ఈ సముద్ర మార్గం ద్వారా వెళ్లడం వల్ల దీనికి అంతర్జాతీయంగా వ్యూహాత్మక ప్రాధాన్యం ఉంది.

ఈ నేపథ్యంలో సముద్ర రవాణా భద్రతను కాపాడేందుకు అమెరికా మరియు దాని మిత్రదేశాలు కలిసి చర్యలు తీసుకునే అవకాశముందని ట్రంప్ సూచించారు. అవసరమైతే ఈ ప్రాంతానికి అదనపు యుద్ధ నౌకలను కూడా పంపే అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు. ప్రపంచ వాణిజ్యానికి అత్యంత కీలకమైన ఈ సముద్ర మార్గంలో ఏవైనా అడ్డంకులు ఏర్పడితే అంతర్జాతీయ మార్కెట్లపై పెద్ద ప్రభావం పడే ప్రమాదం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు.హర్మూజ్ జలసంధి భౌగోళికంగా చిన్నదైనా వ్యూహాత్మకంగా అత్యంత కీలకమైన సముద్ర మార్గంగా పరిగణించబడుతుంది. పర్షియన్ గల్ఫ్ ప్రాంతంలోని ఇరాన్, ఇరాక్, కువైట్, సౌదీ అరేబియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ వంటి చమురు ఉత్పత్తి దేశాల నుంచి ప్రపంచానికి వెళ్లే చమురు ప్రధానంగా ఈ మార్గం ద్వారానే తరలించబడుతుంది. ప్రతి రోజు లక్షల బ్యారెళ్ల చమురు ఈ మార్గం ద్వారా ప్రపంచ మార్కెట్లకు చేరుతుందని అంతర్జాతీయ ఇంధన సంస్థల అంచనా. అందువల్ల ఇక్కడ చిన్న అంతరాయం జరిగినా అంతర్జాతీయ చమురు ధరలు వెంటనే పెరిగే అవకాశం ఉంటుంది.

ఇక ఇరాన్ రాజకీయ నాయకత్వంపై వస్తున్న వాదనలపై కూడా అరాగ్చీ స్పందించారు. ఇరాన్ సుప్రీం లీడర్ మొజ్తాబా ఖమేనీ ఇటీవల జరిగిన దాడుల్లో గాయపడ్డారని అమెరికా అధికారులు చేసిన వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా ఖండించారు. ఆ వార్తల్లో ఎలాంటి నిజం లేదని స్పష్టం చేశారు. సుప్రీం లీడర్‌కు ఎటువంటి ప్రమాదం జరగలేదని, ఆయన ఆరోగ్యం పూర్తిగా బాగానే ఉందని చెప్పారు.అరాగ్చీ వివరాల ప్రకారం సుప్రీం లీడర్ ఇటీవలే దేశ ప్రజలకు ఒక సందేశం కూడా పంపారని తెలిపారు. ఇరాన్ రాజ్యాంగం ప్రకారం ఆయన తన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తిస్తున్నారని చెప్పారు. దేశ రాజకీయ వ్యవస్థ ఒకే వ్యక్తిపై ఆధారపడి ఉండదని కూడా ఆయన పేర్కొన్నారు. ఇరాన్‌లో సంస్థాగత వ్యవస్థ బలంగా ఉందని, ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనే సామర్థ్యం దేశానికి ఉందని ఆయన అన్నారు.

అణు కార్యక్రమానికి సంబంధించిన అంశాలపై కూడా అరాగ్చీ స్పందించారు. ఇటీవల స్విట్జర్లాండ్‌లోని జెనీవాలో జరిగిన అణు చర్చల సమయంలో తాను అమెరికా ప్రతినిధులపై ఆగ్రహంగా ప్రవర్తించానని వచ్చిన వార్తలను ఆయన ఖండించారు. ఇరాన్ వద్ద అణుబాంబులకు సరిపడా యురేనియం నిల్వలు ఉన్నాయని బెదిరించానన్న వార్తలు పూర్తిగా తప్పుదోవ పట్టించేలా ఉన్నాయని చెప్పారు.చర్చల సమయంలో ఇరాన్ వద్ద ఉన్న యురేనియం నిల్వల గురించి ప్రస్తావించామని ఆయన అంగీకరించారు. అయితే దాన్ని బెదిరింపుగా చెప్పలేదని స్పష్టం చేశారు. చర్చలలో ఇరాన్ ఎంతవరకు రాజీ పడేందుకు సిద్ధంగా ఉందో వివరించే సందర్భంలోనే ఆ విషయాన్ని ప్రస్తావించామని చెప్పారు. ప్రస్తుతం ఇరాన్ వద్ద సుమారు 60 శాతం శుద్ధి చేసిన సుమారు 440 కిలోల యురేనియం నిల్వలు ఉన్నాయని ఆయన వివరించారు.ఈ సమాచారం చెప్పడం ద్వారా ఇరాన్ అణు కార్యక్రమం గురించి పారదర్శకత చూపించడమే ఉద్దేశమని అరాగ్చీ పేర్కొన్నారు. అంతర్జాతీయ చర్చల్లో తమ దేశం నిజాయితీగా వ్యవహరిస్తుందని కూడా ఆయన చెప్పారు. జెనీవాలో జరిగిన చర్చల పూర్తి వివరాలు త్వరలో బయటకు వస్తాయని, అప్పుడు వాస్తవాలు అందరికీ స్పష్టమవుతాయని ఆయన అన్నారు.ప్రస్తుతం మధ్యప్రాచ్య ప్రాంతంలో పెరుగుతున్న ఉద్రిక్త పరిస్థితులు ప్రపంచ రాజకీయాల్లో ముఖ్య అంశంగా మారాయి. ఇరాన్, అమెరికా, ఇజ్రాయెల్ మధ్య కొనసాగుతున్న రాజకీయ మరియు భద్రతా ఉద్రిక్తతలు అంతర్జాతీయ సమాజం దృష్టిని ఆకర్షిస్తున్నాయి. ఈ పరిస్థితుల్లో హర్మూజ్ జలసంధి భద్రత, ఇరాన్ అణు కార్యక్రమం, ప్రాంతీయ భద్రతా అంశాలు ప్రపంచ దేశాలకు కీలకమైనవిగా మారాయి.

విశ్లేషకుల అభిప్రాయం ప్రకారం హర్మూజ్ జలసంధి పరిస్థితులు స్థిరంగా లేకపోతే ప్రపంచ ఇంధన మార్కెట్లపై వెంటనే ప్రభావం పడే అవకాశం ఉంది. ముఖ్యంగా చమురు ధరలు పెరగడం, అంతర్జాతీయ వాణిజ్య రవాణా ఖర్చులు అధికమవడం వంటి పరిణామాలు చోటు చేసుకోవచ్చు.

# కేటీఆర్ డ్రగ్స్ టెస్ట్‌కు సిద్ధమా?

మొదటిపేజీ తరువాయి

రాజకీయాల్లో తీవ్ర చర్చకు దారి తీసింది. ఈ ఘటనపై రాజకీయ పార్టీల మధ్య ఆరోపణలు, ప్రతిఆరోపణలు కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ కేసుకు సంబంధించి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరియు ఆయన అనుచరులు స్పష్టత ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరగాల్సిన అవసరం ఉందని కూడా ఆయన పేర్కొన్నారు.మహేశ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రంలో డ్రగ్స్ వినియోగాన్ని పూర్తిగా అరికట్టాలన్న లక్ష్యంతో ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని చెప్పారు. ముఖ్యంగా డ్రగ్స్ మాఫియాను అడ్డుకునేందుకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఈగల్ బృందం నిరంతరం దాడులు నిర్వహిస్తోందని తెలిపారు. ఈ దాడులను రాజకీయ కోణంలో చూడడం సరైంది కాదని ఆయన అన్నారు. డ్రగ్స్ సమస్య సమాజానికి ప్రమాదకరమని, అందుకే దీనిపై కఠినంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు.

మొయినాబాద్ ఫామ్ హౌస్ ఘటనపై స్పందిస్తూ మహేశ్ గౌడ్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఈ కేసులో బయటకు వస్తున్న అంశాలు చాలా ఆందోళనకరంగా ఉన్నాయని అన్నారు. ముఖ్యంగా రాజకీయ నాయకులు, వ్యాపార వర్గాలకు చెందిన వ్యక్తులు ఈ కేసులో ఉండటం వల్ల ప్రజల్లో అనేక అనుమానాలు కలుగుతున్నాయని చెప్పారు. ఈ నేపథ్యంలో కేటీఆర్ మరియు ఆయనతో సంబంధం ఉన్న వ్యక్తులు ఈ విషయంపై స్పష్టంగా మాట్లాడాలని ఆయన కోరారు.డ్రగ్స్ వినియోగంపై ఎవరైనా అనుమానాలు ఉంటే అవి తొలగించేందుకు ముందుకు రావాలని మహేశ్ గౌడ్ సూచించారు. అవసరమైతే డ్రగ్స్ పరీక్షలు చేయించుకోవడానికి కేటీఆర్ సిద్ధంగా ఉండాలని ఆయన సవాల్ విసిరారు. రాజకీయ నాయకులు ప్రజలకు ఆదర్శంగా ఉండాలని, అందుకే ఇలాంటి అంశాల్లో పారదర్శకంగా వ్యవహరించడం అవసరమని అన్నారు.

ఈ సందర్భంలో ఆయన మరో ప్రతిపాదన కూడా చేశారు. అసెంబ్లీ సమావేశాల సమయంలో రాష్ట్రంలోని అన్ని ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు డ్రగ్స్ పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ప్రజాప్రతినిధులు డ్రగ్స్ వినియోగం నుంచి దూరంగా ఉన్నారని నిరూపించడానికి ఇది మంచి అవకాశమని ఆయన అన్నారు. అందరూ కలిసి పరీక్షలు చేయించుకుంటే సమాజానికి కూడా మంచి సందేశం వెళ్తుందని చెప్పారు.డ్రగ్స్ నిర్మూలనపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని మహేశ్ గౌడ్ తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ విషయంలో కఠినంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. తెలంగాణను పూర్తిగా డ్రగ్స్ రహిత రాష్ట్రంగా మార్చాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. అందుకే పోలీసు శాఖతో పాటు ప్రత్యేక దళాలను ఏర్పాటు చేసి మత్తు పదార్థాలపై దాడులు నిర్వహిస్తున్నారని తెలిపారు.

డ్రగ్స్ వినియోగం సమాజంపై తీవ్రమైన ప్రభావం చూపుతుందని మహేశ్ గౌడ్ అన్నారు. ముఖ్యంగా యువతపై దీని ప్రభావం ఎక్కువగా ఉంటుందని చెప్పారు. అందుకే ఈ సమస్యను చాలా గంభీరంగా తీసుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. డ్రగ్స్ వ్యాపారాన్ని అరికట్టేందుకు ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటోందని తెలిపారు.అదేవిధంగా గత పాలనపై కూడా ఆయన విమర్శలు చేశారు. పదేళ్ల పాటు కొనసాగిన బీఆర్ఎస్ ప్రభుత్వ కాలంలో రాష్ట్రంలో డ్రగ్స్ సంస్కృతి పెరిగిందని ఆరోపించారు. ఆ సమయంలో డ్రగ్స్ సమస్యను పట్టించుకోలేదని ఆయన అన్నారు. ఫలితంగా మత్తు పదార్థాల వినియోగం పెరిగి యువతపై ప్రతికూల ప్రభావం పడిందని పేర్కొన్నారు.ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ఈ పరిస్థితిని మార్చేందుకు ప్రయత్నిస్తున్నట్లు మహేశ్ గౌడ్ చెప్పారు. డ్రగ్స్ సరఫరా చేసే నెట్‌వర్క్‌ను పూర్తిగా ధ్వంసం చేయడానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రాష్ట్రంలో ఎక్కడైనా డ్రగ్స్ వినియోగం లేదా విక్రయాలు జరుగుతున్నట్లు సమాచారం వస్తే వెంటనే పోలీసులు చర్యలు తీసుకుంటున్నారని చెప్పారు.మొయినాబాద్ ఫామ్ హౌస్ ఘటన కూడా అదే క్రమంలో వెలుగులోకి వచ్చిందని మహేశ్ గౌడ్ తెలిపారు. డ్రగ్స్ పార్టీ జరుగుతున్నట్లు సమాచారం రావడంతో పోలీసులు వెంటనే దాడులు నిర్వహించారని చెప్పారు. ఈ దాడిలో పలువురు వ్యక్తులు పట్టుబడినట్లు సమాచారం ఉందని అన్నారు. ఈ కేసు విచారణ కొనసాగుతోందని, పూర్తి వివరాలు దర్యాప్తులో బయటకు వస్తాయని చెప్పారు.ఈ కేసును రాజకీయ రంగులో చూడకుండా సమాజ ప్రయోజనాల కోణంలో చూడాలని ఆయన సూచించారు. డ్రగ్స్ సమస్యపై రాజకీయాలు చేయడం సమంజసం కాదని అన్నారు. రాష్ట్రాన్ని డ్రగ్స్ రహితంగా మార్చడంలో అన్ని రాజకీయ పార్టీలు కలిసి పనిచేయాలని ఆయన కోరారు.మహేశ్ గౌడ్ మాట్లాడుతూ ప్రజల్లో కూడా అవగాహన పెరగాల్సిన అవసరం ఉందన్నారు. డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే ప్రమాదాల గురించి యువతకు తెలియజేయాలని చెప్పారు. కుటుంబాలు, విద్యాసంస్థలు, సామాజిక సంస్థలు కూడా ఈ విషయంలో ముందుకు రావాలని సూచించారు.రాష్ట్రంలో డ్రగ్స్ నిర్మూలన కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలకు ప్రజలు సహకరించాలని ఆయన కోరారు. ఎక్కడైనా అనుమానాస్పద కార్యకలాపాలు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ప్రజల సహకారం ఉంటే డ్రగ్స్ సమస్యను పూర్తిగా అరికట్టడం సాధ్యమవుతుందని ఆయన అన్నారు.మొత్తం మీద మొయినాబాద్ డ్రగ్స్ కేసు తెలంగాణ రాజకీయాల్లో పెద్ద చర్చకు దారి తీసింది.

# మూసీ ప్రాజెక్టుపై డీపీఆర్ విడుదల చేయాలి



మొదటిపేజీ తరువాయి

రిపోర్ట్ ప్రకారం ఈ ప్రాజెక్టు ఖర్చు సుమారు రూ.5,641 కోట్లుగా అంచనా వేసినట్లు ఆమె గుర్తు చేశారు. అయితే కేవలం ఆరు నెలల వ్యవధిలోనే ఖర్చు అంచనాలు మరింత పెరిగినట్లు కనిపిస్తోందని ఆమె అన్నారు. దాదాపు రూ.1400 కోట్ల వరకు అదనంగా ఎందుకు పెరిగిందో ప్రభుత్వం వివరించాల్సిన అవసరం ఉందని కవిత పేర్కొన్నారు.ప్రాజెక్టుకు సంబంధించిన ప్రెజెంటేషన్ కార్యక్రమంపై కూడా ఆమె విమర్శలు చేశారు. మూసీ ప్రాజెక్టు వివరాలు తెలియజేసే కార్యక్రమానికి రియల్ ఎస్టేట్ వ్యాపారులు, ప్రపంచ బ్యాంక్ ప్రతినిధులు, మంత్రులను పిలిచారని ఆమె అన్నారు. కానీ ఈ ప్రాజెక్టు కారణంగా ఇళ్లు కోల్పోయిన బాధితులను మాత్రం ఆ సమావేశానికి ఎందుకు పిలవలేదని ఆమె ప్రశ్నించారు. ప్రాజెక్టు వల్ల ప్రభావితమయ్యే ప్రజలకు కూడా మాట్లాడే అవకాశం ఇవ్వాల్సిన అవసరం ఉందని ఆమె పేర్కొన్నారు.

మూసీ నదిలో కలుస్తున్న కాలుష్యంపై కూడా కవిత ప్రస్తావించారు. నగరంలోని అనేక నాలాల నుంచి మురుగు నీరు మూసీలోకి వస్తోందని ఆమె తెలిపారు. సుమారు 16 ప్రధాన నాలాల నుంచి మురుగు నీరు నదిలోకి చేరుతోందని ఆమె అన్నారు. నగరంలోని వ్యర్థాలు, కాలుష్య జలాలు కూడా అదే మార్గంలో మూసీలోకి చేరుతున్నాయని పేర్కొన్నారు. ఈ సమస్యలను పరిష్కరించకుండా కేవలం గ్రాఫిక్స్ చూపిస్తూ ప్రాజెక్టు వివరాలు చెప్పడం సరైంది కాదని ఆమె అన్నారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విధానాలపై కూడా కవిత విమర్శలు చేశారు. రాష్ట్రంలో పాలన కంటే ప్రచారమే ఎక్కువగా కనిపిస్తోందని ఆమె వ్యాఖ్యానించారు. మూసీ ప్రాజెక్టు విషయంలో కూడా అసలు పరిస్థితులు చెప్పకుండా ఆకర్షణీయమైన చిత్రాలు చూపిస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆమె ఆరోపించారు. హైడ్రా చర్యలపై కూడా కవిత తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ముఖ్యంగా హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్‌పై ఆమె విమర్శలు గుప్పించారు. ఇప్పటివరకు తన సంస్థ తరఫున హైడ్రాకు ఆరు ఫిర్యాదులు చేసినట్లు ఆమె తెలిపారు. అయితే వాటిపై సరైన చర్యలు తీసుకోలేదని ఆమె అన్నారు. కొన్ని ప్రాంతాల్లో నాలాలు ఆక్రమించి విల్లాలు నిర్మిస్తున్న సంస్థలపై చర్యలు తీసుకోవాలని కోరినా, అవి తమ పరిధిలోకి రావని హైడ్రా కమిషనర్ చెప్పడం ఆశ్చర్యకరంగా ఉందని ఆమె అన్నారు.హైడ్రా అధికారుల చర్యల్లో అసమానత కనిపిస్తోందని కూడా ఆమె ఆరోపించారు. కొందరిపై కఠిన చర్యలు తీసుకుంటూ మరికొందరిని వదిలేస్తున్నారని ఆమె అన్నారు. ఈ విషయంలో పూర్తి వివరాలు తన వద్ద ఉన్నాయని ఆమె పేర్కొన్నారు. అవసరమైతే వాటిని ప్రజల ముందు ఉంచుతానని కూడా ఆమె చెప్పారు. హైడ్రా తరఫున సోషల్ మీడియాలో విడుదల అవుతున్న వీడియోలపై కూడా కవిత విమర్శలు చేశారు. అధికారులు తమ పనిపై దృష్టి పెట్టాల్సిందిపోయి ప్రచార కార్యక్రమాలపై ఎక్కువగా దృష్టి పెడుతున్నారని ఆమె అన్నారు. వీడియోలు విడుదల చేస్తూ ప్రచారం చేయడం సరైన విధానం కాదని ఆమె వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా ఆమె ప్రభుత్వానికి హెచ్చరిక కూడా జారీ చేశారు. తాను వెల్లడించే ఆధారాలను పట్టించుకోకుండా ఉంటే ప్రభుత్వం మరియు సంబంధిత అధికారులపై పరువు నష్టం దావా వేస్తానని కవిత స్పష్టం చేశారు. హైడ్రా తరఫున చేసిన కొన్ని ట్వీట్లు వెంటనే తొలగించాలని కూడా ఆమె కోరారు. అవి కొనసాగితే చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని ఆమె తెలిపారు.తెలంగాణలో ప్రస్తుతం రియల్ ఎస్టేట్ ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని పాలన సాగుతోందని కూడా ఆమె ఆరోపించారు. సాధారణ ప్రజల సమస్యలు పక్కన పెట్టి భూవ్యవహారాలకు ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నారని ఆమె అన్నారు. ముఖ్యంగా నగర పరిసర ప్రాంతాల్లో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజల్లో అనేక సందేహాలు ఉన్నాయని ఆమె పేర్కొన్నారు. ఖమ్మం జిల్లాలోని వెలుగుమట్ల ప్రాంతానికి సంబంధించిన సమస్యలపై కూడా కవిత స్పందించారు. అక్కడ అసలైన బాధితులకు ఇళ్ల పట్టాలు ఇవ్వలేదని ఆమె ఆరోపించారు. కొంతమంది కాంగ్రెస్ కార్యకర్తలకు మాత్రమే ప్రయోజనం కలిగేలా చర్యలు తీసుకున్నారనే సమాచారం తమకు అందిందని ఆమె అన్నారు. ఈ విషయంపై త్వరలోనే ఆ ప్రాంతాన్ని స్వయంగా సందర్శించి పరిస్థితులను పరిశీలిస్తానని ఆమె తెలిపారు.ప్రజల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడం తమ బాధ్యతగా భావిస్తున్నామని కవిత అన్నారు. మూసీ ప్రాజెక్టు, హైడ్రా చర్యలు, భూముల కేటాయింపుల వంటి అంశాలపై పారదర్శకత అవసరమని ఆమె పేర్కొన్నారు. ప్రజలకు పూర్తి సమాచారం ఇవ్వకుండా నిర్ణయాలు తీసుకోవడం సరైంది కాదని ఆమె అభిప్రాయపడ్డారు. మూసీ నది పునరుద్ధరణ కార్యక్రమం నిజంగా ప్రజలకు ఉపయోగపడే విధంగా ఉండాలని కవిత సూచించారు. కాలుష్య నియంత్రణ, మురుగు నీటి నిర్వహణ, బాధితుల పునరావాసం వంటి అంశాలను ప్రభుత్వం ప్రాధాన్యంగా తీసుకోవాలని ఆమె అన్నారు. ప్రజల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుంటూ నిర్ణయాలు తీసుకుంటేనే ప్రాజెక్టు విజయవంతమవుతుందని ఆమె పేర్కొన్నారు. మొత్తం మీద మూసీ ప్రాజెక్టు, హైడ్రా చర్యలు, భూముల కేటాయింపులు వంటి అంశాలపై ప్రభుత్వం పూర్తి వివరాలు వెల్లడించాలని కవిత డిమాండ్ చేశారు. ప్రజల అనుమానాలను తొలగించేలా పారదర్శకంగా వ్యవహరించాలని ఆమె సూచించారు. ప్రజల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం నిర్ణయాలు తీసుకోవాలని కూడా ఆమె అన్నారు.

# డ్రగ్స్ టెస్టుకు నేను సిద్ధం...

మొదటిపేజీ తరువాయి



ప్రజాప్రతినిధులు ఈ పరీక్ష చేయించుకోవాలన్న మహేశ్ కుమార్ గౌడ్ సూచనను స్వాగతిస్తున్నాను. మనమే ఉదాహరణగా నిలుద్దాం" అని కేటీఆర్ 'ఎక్స్'లో పోస్ట్ చేశారు.

సోమవారం నుంచి ప్రారంభమయ్యే అసెంబ్లీ సమావేశాల సందర్భంగా, కాంగ్రెస్ ఎమ్మెల్యేలతో పాటు కేటీఆర్, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలందరూ డ్రగ్స్ టెస్టుకు రావాలని టీపీసీసీ అధ్యక్షుడు బి. మహేశ్ కుమార్ గౌడ్ సవాల్ విసిరారు. శనివారం రాత్రి మొయినాబాద్‌లోని ఓ ఫామ్‌హౌస్‌పై పోలీసులు దాడి చేయగా, బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి సహా ఆరుగురు డ్రగ్స్ తీసుకున్నట్లు తేలిన నేపథ్యంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.

ఈ పరిణామాలపై స్పందించిన కేటీఆర్.. డ్రగ్స్ కేసును అడ్డం పెట్టుకుని బీఆర్ఎస్ పార్టీపై బురద చల్లడం నీచ రాజకీయాలకు నిదర్శనమని మండిపడ్డారు. ప్రతీ డ్రగ్స్ కేసులోకి అనవసరంగా తన పేరును లాగితే చట్టపరమైన నోటీసులతో స్పందించాల్సి ఉంటుందని హెచ్చరించారు.

హైదరాబాద్ శివారు మొయినాబాద్‌లోని ఫామ్‌హౌస్‌పై శనివారం రాత్రి ఈగిల్ బృందం దాడి చేయగా, టీడీపీ ఎంపీ పుట్టా మహేశ్ కుమార్, మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డితో పాటు మొత్తం ఆరుగురికి డ్రగ్స్ పరీక్షల్లో పాజిటివ్‌గా నిర్ధారణ అయింది. పట్టుబడిన వారిని ఈగిల్ బృందం మొయినాబాద్ పోలీసులకు అప్పగించింది.

# నెతన్యాహు మృతి వదంతులు

- ఇజ్రాయెల్ ప్రధాని కార్యాలయం కీలక ప్రకటన
- సోషల్ మీడియాలో వైరల్‌గా మారిన వీడియో
- వీడియోలో నెతన్యాహుకు ఆరు వేళ్లు
- ఏఐ వీడియో అంటూ సోషల్ మీడియాలో చర్చలు
- "బీబీ ఎక్కడ?" అంటూ అంతర్జాతీయ వ్యాఖ్యాత ప్రశ్న
- వదంతులను ఖండించిన నెతన్యాహు కార్యాలయం
- కెమెరా కోణం వల్లే అలా జరగవచ్చిన వివరణ

**నేషనల్‌బ్యూరో, (ప్రజాక్షేత్రం):**

ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు మృతి చెందారనే వార్తలు ఇటీవల సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారం కావడంతో అంతర్జాతీయ స్థాయిలో చర్చకు దారి తీసింది. పశ్చిమాసియా ప్రాంతంలో కొనసాగుతున్న ఉద్రిక్త పరిస్థితుల మధ్య ఆయన ప్రాణాలు కోల్పోయారని కొందరు పోస్టులు చేయడం ప్రారంభించారు. ఈ వార్తలు వేగంగా వ్యాపించడంతో అనేకమంది నెటిజన్లు దీనిపై స్పందించారు. అయితే ఈ ప్రచారాన్ని ఇజ్రాయెల్ ప్రధాని కార్యాలయం పూర్తిగా ఖండించింది. నెతన్యాహు ఆరోగ్యంగా ఉన్నారని, తన విధులను సాధారణంగా నిర్వహిస్తున్నారని అధికారికంగా ప్రకటించింది.

ఈ వదంతులు వ్యాపించడానికి కారణమైన అంశం ఒక వీడియోగా భావిస్తున్నారు. ఇటీవల జరిగిన ఒక సమావేశానికి సంబంధించిన వీడియోను నెతన్యాహు తన సామాజిక మాధ్యమ ఖాతాలో పంచుకున్నారు. ఆ వీడియోలో ఆయన పశ్చిమాసియా ప్రాంతంలో జరుగుతున్న ఉద్రిక్త పరిణామాల గురించి మాట్లాడారు. ఈ వీడియోను పరిశీలించిన కొందరు సోషల్ మీడియా వినియోగదారులు అందులో కొన్ని అనుమానాస్పద అంశాలు ఉన్నాయని వ్యాఖ్యానించారు. ప్రత్యేకంగా వీడియోలో ఒక దృశ్యం గురించి ఎక్కువగా చర్చ జరిగింది. నెతన్యాహు మాట్లాడుతున్న సమయంలో ఆయన కుడి చేతిని పైకి ఎత్తినప్పుడు చేతికి ఆరు వేళ్లు ఉన్నట్లు కనిపించిందని కొందరు పేర్కొన్నారు. ఆ దృశ్యాన్ని స్క్రీన్‌షాట్ రూపంలో సోషల్ మీడియాలో పంచుకుంటూ అది సాధారణ వీడియోలో కనిపించని అంశమని వారు చెప్పారు. దీనిని ఆధారంగా తీసుకుని ఆ వీడియో కృత్రిమ మేధస్సు సాంకేతికతతో రూపొందించబడినదై ఉండవచ్చని కొందరు అనుమానాలు వ్యక్తం చేశారు.

సోషల్ మీడియాలో కొందరు దీనిని "ఫింగర్ గ్లిచ్"గా అభివర్ణించారు. ఏఐ ద్వారా రూపొందించిన వీడియోల్లో ఇలాంటి పొరపాట్లు కొన్నిసార్లు కనిపిస్తాయని వారు పేర్కొన్నారు. దీంతో ఆ వీడియో నిజంగా నెతన్యాహు పాల్గొన్న సమావేశానికి సంబంధించినదా లేదా అన్న చర్చలు ప్రారంభమయ్యాయి. ఈ అనుమానాలు మరింతగా వ్యాపించడంతో ఆయన గురించి పలు ఊహాగానాలు కూడా వెలువడ్డాయి. ఈ సందర్భంలో కొందరు నెటిజన్లు నెతన్యాహు నిజంగా బతికే ఉన్నారా అనే ప్రశ్నలు కూడా లేవనెత్తారు. మరికొందరు ఆయనపై దాడి జరిగి ఉండవచ్చని లేదా యుద్ధ పరిస్థితుల్లో ప్రాణాలు కోల్పోయి ఉండవచ్చని ప్రచారం చేయడం ప్రారంభించారు. ఈ వదంతులు కొద్ది గంటల్లోనే పెద్ద ఎత్తున వ్యాపించాయి.

ఈ అంశంపై అమెరికాకు చెందిన కన్జర్వేటివ్ వ్యాఖ్యాత కాండిస్ ఓవెన్స్ కూడా స్పందించారు. ఆమె సోషల్ మీడియాలో చేసిన వ్యాఖ్యలు మరింత చర్చకు దారి తీశాయి. "బీబీ ఎక్కడ?" అంటూ ఆమె ప్రశ్నించారు. నెతన్యాహును సూచిస్తూ ఆమె చేసిన ఈ వ్యాఖ్యలు అంతర్జాతీయంగా కూడా చర్చకు వచ్చాయి. అదేవిధంగా ఇజ్రాయెల్ ప్రభుత్వం విడుదల చేసిన వీడియోల గురించి కూడా ఆమె ప్రశ్నించారు. ఏఐ సాంకేతికతతో రూపొందించిన వీడియోలు ఎందుకు విడుదల చేస్తున్నారో వివరించాలని ఆమె కోరారు. అలాగే ఆ వీడియోను తరువాత ఎందుకు తొలగించారన్న అంశంపై కూడా ఆమె సందేహాలు వ్యక్తం చేశారు. ఈ వ్యాఖ్యలతో సోషల్ మీడియాలో చర్చలు మరింత వేగం పుంజుకున్నాయి.

అనేక మంది నెటిజన్లు వీడియోలోని కొన్ని క్షణాలను చూపిస్తూ తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. స్క్రీన్‌షాట్లు పంచుకుంటూ ఆరు వేళ్లు కనిపిస్తున్నాయని వారు పేర్కొన్నారు. ఈ పోస్టులు వైరల్ కావడంతో నెతన్యాహు మృతి చెందారనే ప్రచారం మరింత వేగంగా వ్యాపించింది. ఈ పరిస్థితుల్లో స్పందించిన నెతన్యాహు కార్యాలయం సోషల్ మీడియాలో వస్తున్న ప్రచారాన్ని పూర్తిగా ఖండించింది. ఆ వార్తల్లో ఎలాంటి నిజం లేదని స్పష్టం చేసింది. ప్రధాని సురక్షితంగా ఉన్నారని, సాధారణంగానే తన ప్రభుత్వ బాధ్యతలను నిర్వర్తిస్తున్నారని పేర్కొంది. సోషల్ మీడియాలో వ్యాపిస్తున్న వదంతులను ప్రజలు నమ్మవద్దని కూడా సూచించింది.

వీడియోలో కనిపించిన అనుమానాస్పద దృశ్యాలపై నిపుణులు కూడా స్పందించారు. కెమెరా కోణం, వెలుతురు ప్రభావం లేదా చేతి కదలికల వల్ల కొన్ని సందర్భాల్లో దృశ్య భ్రమలు ఏర్పడవచ్చని వారు చెప్పారు. అటువంటి పరిస్థితుల్లో వేళ్ల సంఖ్య ఎక్కువగా కనిపించినట్లుగా భావించవచ్చని తెలిపారు. దీనిని తప్పుగా అర్థం చేసుకుని ఏఐ వీడియోగా భావించే అవకాశముందని నిపుణులు పేర్కొన్నారు. ఇదిలా ఉండగా పశ్చిమాసియా ప్రాంతంలో ప్రస్తుతం పరిస్థితులు ఉద్రిక్తంగా కొనసాగుతున్నాయి. ఇటీవల ఇజ్రాయెల్ మరియు అమెరికా సంయుక్తంగా ఇరాన్‌కు సంబంధించిన లక్ష్యాలపై దాడులు చేసినట్లు వార్తలు వచ్చాయి. ఈ సంఘటనల తరువాత ప్రాంతంలో ఉద్రిక్తతలు మరింత పెరిగాయి. అనేక దేశాలు కూడా పరిస్థితిని గమనిస్తూ ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి.

ఈ నేపథ్యంలో ఇరాన్‌కు చెందిన ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ కూడా నెతన్యాహుపై తీవ్ర వ్యాఖ్యలు చేసింది. ఆయనపై తీవ్ర విమర్శలు చేస్తూ హెచ్చరికలు జారీ చేసింది. పిల్లల ప్రాణాలు తీసే నాయకుడిగా ఆయనను అభివర్ణిస్తూ వ్యాఖ్యానించింది. ఈ వ్యాఖ్యలు కూడా అంతర్జాతీయంగా చర్చకు దారి తీసాయి. అదే సమయంలో నెతన్యాహు గురించి వస్తున్న వార్తలపై ఇరాన్ వర్గాలు కూడా సందేహాలు వ్యక్తం చేశాయి. ఆయన మరణించారా లేదా అన్నది స్పష్టంగా తెలియదని పేర్కొన్నాయి. కొందరు ఆయన దేశం విడిచి వెళ్లి ఉండవచ్చని కూడా వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలతో పరిస్థితి మరింత గందరగోళంగా మారింది.

అయితే ఇజ్రాయెల్ ప్రభుత్వం మాత్రం స్పష్టంగా స్పందించింది. నెతన్యాహు క్షేమంగానే ఉన్నారని మళ్లీ మళ్లీ ప్రకటించింది. ఆయనపై వస్తున్న వదంతులు అసత్యమని తెలిపింది. సోషల్ మీడియాలో వ్యాపిస్తున్న సమాచారం నిజమా కాదా అన్నది ధృవీకరించకుండా నమ్మవద్దని ప్రజలకు సూచించింది. మొత్తం మీద ఒక వీడియో చుట్టూ మొదలైన అనుమానాలు సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున వదంతులకు దారి తీసాయి. అయితే అధికారికంగా ఇజ్రాయెల్ ప్రభుత్వం ఇచ్చిన వివరణతో ఆ ప్రచారం తప్పుడు సమాచారం అని స్పష్టమైంది. అయినప్పటికీ ఈ సంఘటన సోషల్ మీడియాలో వదంతులు ఎంత వేగంగా వ్యాపిస్తాయో మరోసారి గుర్తుచేసిందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.



# దేశ ప్రతిష్టకు భంగం కలిగిస్తున్న కాంగ్రెస్

- దేశ ప్రతిష్టకు భంగం కలిగిస్తున్న కాంగ్రెస్
- ఏఐ సదస్సు వద్ద నిరసనలు సిగ్గుచేటు
- కేంద్ర హోం మంత్రి అమిత్ షా విమర్శలు
- రాహుల్ దేశాన్ని కించపరుస్తున్నారని ఆరోపణలు
- అంతర్జాతీయ వేదికలపై రాజకీయం సరికాదని హితవు
- ప్రజాక్షేత్రంలో బీజేపీని ఎదుర్కోవాలని సవాల్
- అసోంలో ఆరోగ్య రంగ అభివృద్ధిపై ప్రశంసలు
- మెడికల్ కాలేజీలు, ఆస్పత్రుల పనులకు శ్రీకారం
- అసోంను వైద్య రంగంలో అగ్రగామిగా నిలుపుతామని హామీ

**నేషనల్‌బ్యూరో, (ప్రజాక్షేత్రం):**

కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా తీవ్ర విమర్శలు గుప్పించారు. భారతదేశ ప్రతిష్టను దెబ్బతీసేలా కాంగ్రెస్ నాయకత్వం వ్యవహరిస్తోందని ఆయన ఆరోపించారు. ముఖ్యంగా ఇటీవల ఢిల్లీలో జరిగిన ఏఐ ఇంపాక్ట్ సదస్సు సందర్భంగా జరిగిన నిరసనలను ఆయన తీవ్రంగా తప్పుబట్టారు. అంతర్జాతీయ ప్రాధాన్యం ఉన్న వేదికలపై ఇలాంటి నిరసనలు చేయడం దేశానికి మేలు చేయదని ఆయన అన్నారు. అసోం రాష్ట్రంలోని గువహటిలో ఆదివారం నిర్వహించిన బహిరంగ సభలో అమిత్ షా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన దేశ రాజకీయ పరిస్థితులు, అభివృద్ధి కార్యక్రమాలు, అలాగే కాంగ్రెస్ పార్టీపై విమర్శలు చేశారు. ముఖ్యంగా ఏఐ సదస్సు సందర్భంగా కాంగ్రెస్ యువజన విభాగం నేతలు చేసిన నిరసనపై ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు.

అమిత్ షా మాట్లాడుతూ భారతదేశాన్ని ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగంలో ముందుకు తీసుకెళ్లాలనే లక్ష్యంతో ఢిల్లీలో ఏఐ ఇంపాక్ట్ సదస్సు నిర్వహించామని తెలిపారు. ప్రపంచంలోని పలు దేశాల ప్రతినిధులు, పరిశోధకులు, పెట్టుబడిదారులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారని చెప్పారు. భారతదేశంలో అభివృద్ధి చెందుతున్న సాంకేతికతను ప్రపంచానికి చూపించేందుకు ఈ సదస్సు ఎంతో కీలకమని ఆయన పేర్కొన్నారు. అయితే ఈ కార్యక్రమం జరుగుతున్న సమయంలో కాంగ్రెస్ యువజన విభాగానికి చెందిన కొందరు నాయకులు అక్కడికి చేరుకుని నిరసన కార్యక్రమం చేపట్టారని అమిత్ షా చెప్పారు. వారు అర్ధనగ్నంగా నిరసన తెలపడం సరైన విధానం కాదని ఆయన అభిప్రాయపడ్డారు. అంతర్జాతీయ ప్రాధాన్యం ఉన్న కార్యక్రమంలో ఇలాంటి నిరసనలు దేశ ప్రతిష్టను దెబ్బతీసే ప్రమాదం ఉందని అన్నారు.

ప్రతిపక్ష పార్టీలకు నిరసనలు తెలిపే హక్కు ఉందని అమిత్ షా పేర్కొన్నారు. అయితే ఎక్కడ నిరసన తెలపాలి, ఎక్కడ కాదు అన్నది కూడా ఆలోచించాల్సిన అవసరం ఉందని చెప్పారు. అంతర్జాతీయ సదస్సులు జరిగే ప్రదేశాల్లో రాజకీయ నిరసనలు చేయడం సరైంది కాదని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంలో రాహుల్ గాంధీపై కూడా ఆయన విమర్శలు చేశారు. ఈ ఘటనకు సంబంధించి రాహుల్ గాంధీ క్షమాపణ చెప్పాల్సిందిపోయి ఆ నిరసనలో పాల్గొన్న వారిని ప్రశంసించారని అన్నారు. వారిని ధైర్యవంతులుగా పేర్కొనడం ఆశ్చర్యకరమని ఆయన అన్నారు. దేశానికి నష్టం కలిగించే చర్యలను సమర్థించడం బాధ్యతాయుత రాజకీయ నాయకుడి వైఖరి కాదని ఆయన పేర్కొన్నారు.

అమిత్ షా మాట్లాడుతూ రాజకీయాల్లో తాము కూడా చాలా కాలం ప్రతిపక్షంగా పనిచేసిన అనుభవం ఉందని చెప్పారు. అయితే అంతర్జాతీయ కార్యక్రమాల వద్ద ఇలాంటి నిరసనలు నిర్వహించలేదని ఆయన అన్నారు. రాజకీయాలు చేయాల్సిన ప్రదేశాలు వేరుగా ఉంటాయని చెప్పారు. బీజేపీ లేదా ప్రధానమంత్రి నరేంద్ర మోదీని విమర్శించడం ఒక రాజకీయ విధానం కావచ్చని ఆయన అన్నారు. కానీ ఆ క్రమంలో దేశాన్నే విమర్శించడం సరైంది కాదని చెప్పారు. బీజేపీని వ్యతిరేకించే ప్రయత్నంలో కొందరు చివరకు దేశాన్నే వ్యతిరేకించే పరిస్థితికి చేరుకుంటున్నారని ఆయన వ్యాఖ్యానించారు.

కాంగ్రెస్ పార్టీకి నిజంగా ప్రజల్లో బలం ఉంటే నేరుగా ప్రజాక్షేత్రంలో బీజేపీని ఎదుర్కోవాలని అమిత్ షా సవాల్ విసిరారు. అంతర్జాతీయ సదస్సుల వద్ద నిరసనలు చేయడం ద్వారా యువతకు అవకాశాలు తగ్గిపోతాయని ఆయన అన్నారు. దేశ అభివృద్ధికి సంబంధించిన కార్యక్రమాల్లో అంతరాయం కలిగించడం సరికాదని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీపై మరోసారి విమర్శలు చేస్తూ ఆయన పార్లమెంటు సమావేశాలకు హాజరుకావడంలో ఆసక్తి చూపడం లేదని అన్నారు. అవసరమైన చోట్ల పాల్గొనకుండా అనవసరమైన విషయాలపై రాజకీయాలు చేస్తున్నారని ఆయన వ్యాఖ్యానించారు. ఇలాంటి చర్యలను భారత ప్రజలు క్షమించరని కూడా ఆయన అన్నారు.

అసోం రాష్ట్ర అభివృద్ధిపై కూడా అమిత్ షా ప్రసంగంలో ప్రస్తావించారు. ముఖ్యంగా ఆరోగ్య రంగంలో అసోం రాష్ట్రం సాధించిన పురోగతిని ఆయన ప్రశంసించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి హిమంత బిస్వ శర్మ ఈ రంగంలో విశేష కృషి చేస్తున్నారని అన్నారు. అసోం ప్రజలకు మెరుగైన వైద్య సదుపాయాలు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని ఆయన చెప్పారు. గతంలో తీవ్రమైన వ్యాధుల చికిత్స కోసం అసోం ప్రజలు ఇతర రాష్ట్రాలకు వెళ్లాల్సి వచ్చేదని అన్నారు. ముఖ్యంగా క్యాన్సర్ చికిత్స కోసం చెన్నై, ముంబయి, ఢిల్లీ వంటి నగరాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఉండేదని చెప్పారు.

ఇప్పుడు రాష్ట్రంలోనే ఆధునిక వైద్య సదుపాయాలు అందుబాటులోకి వస్తున్నాయని అమిత్ షా తెలిపారు. అసోంను ఆరోగ్య రంగంలో స్వయం సమృద్ధి రాష్ట్రంగా తీర్చిదిద్దే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందని అన్నారు. ఈ లక్ష్యాన్ని సాధించడంలో రాష్ట్ర ప్రభుత్వం కీలక అడుగులు వేస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా అమిత్ షా పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. గువహటిలో కొత్తగా నిర్మించిన ప్రాగ్జ్యోతిష్‌పూర్ మెడికల్ కాలేజీ అండ్ హాస్పిటల్‌ను ఆయన ప్రారంభించారు. అలాగే గోలాఘాట్, తీన్ సుకియా ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన క్యాన్సర్ కేంద్రాలను కూడా ప్రారంభించారు.



అదేవిధంగా దిఫూ, జోర్హాట్, బార్పేట ప్రాంతాల్లో నిర్మించబోయే సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రులు మరియు మెడికల్ కాలేజీలకు వర్చువల్‌గా పునాది రాయి వేశారు. ఈ ప్రాజెక్టులు పూర్తయితే రాష్ట్రంలో వైద్య సేవలు మరింత విస్తరించే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. గువహటిలోని సిక్స్ మైల్ ప్రాంతంలో నిర్మించబోయే స్వాస్థ్య భవన్ భవనానికి కూడా అమిత్ షా పునాది రాయి వేశారు. అదేవిధంగా అభయపురి జిల్లా ఆసుపత్రి నిర్మాణానికి కూడా శ్రీకారం చుట్టారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, వైద్య రంగ నిపుణులు పాల్గొన్నారు. అసోం రాష్ట్ర అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని అమిత్ షా హామీ ఇచ్చారు. రాష్ట్రంలో మౌలిక వసతులు, ఆరోగ్య రంగం, విద్యా రంగ అభివృద్ధికి మరిన్ని ప్రాజెక్టులు తీసుకురావడానికి ప్రయత్నిస్తామని చెప్పారు. మొత్తం మీద గువహటి సభలో అమిత్ షా చేసిన వ్యాఖ్యలు రాజకీయంగా చర్చనీయాంశంగా మారాయి. ఒకవైపు కాంగ్రెస్ పార్టీపై తీవ్ర విమర్శలు చేస్తూనే మరోవైపు అసోం అభివృద్ధి కార్యక్రమాలను ఆయన ప్రస్తావించారు. ఈ వ్యాఖ్యలపై కాంగ్రెస్ పార్టీ ఎలా స్పందిస్తుందన్నది ఇప్పుడు రాజకీయ వర్గాల్లో ఆసక్తిగా మారింది.

# డ్రగ్స్ పార్టీలో ఆరుగురికి పాజిటివ్

మొదటిపేజీ తరువాయి

ప్రకారం ఈ ఘటనలో కాల్పులు కూడా జరగడం పరిస్థితిని మరింత ఉద్రిక్తంగా చేసింది.

ఈ ఘటనపై ఈగల్ స్పెషల్ టీం ఎస్పీ గిరిధర్ వివరాలు వెల్లడించారు. శనివారం రాత్రి అందిన గోప్య సమాచారంతో ఈగల్ టీం, ఎస్‌వోటీ, స్థానిక పోలీసులు సంయుక్తంగా ఫామ్ హౌస్‌పై దాడులు నిర్వహించినట్లు తెలిపారు. మొయినాబాద్ పరిధిలోని ఆజీజ్ నగర్ ప్రాంతంలో ఉన్న బీఎంఆర్ ఫామ్ హౌస్‌లో డ్రగ్స్ పార్టీ జరుగుతున్నట్టు సమాచారం వచ్చిన వెంటనే పోలీసులు అప్రమత్తమయ్యారని చెప్పారు. రాత్రి సుమారు 9:30 గంటల సమయంలో పోలీసు బృందాలు అక్కడికి చేరుకుని ఫామ్ హౌస్‌ను తనిఖీ చేశాయని వెల్లడించారు.

పోలీసులు అక్కడికి చేరుకున్న వెంటనే లోపల ఉన్న కొందరు వ్యక్తులు భయంతో స్పందించారని తెలిపారు. ఆ సమయంలో అక్కడ ఉన్న ఢిల్లీకి చెందిన రియల్ ఎస్టేట్ వ్యాపారి నమిత్ మిశ్రా తుపాకీతో ఒక రౌండ్ కాల్పులు జరిపినట్టు పోలీసులు పేర్కొన్నారు. అయితే వెంటనే పోలీసులు అతడిని అదుపులోకి తీసుకుని పరిస్థితిని నియంత్రించారని తెలిపారు. ఆ తుపాకీ రితేష్ రెడ్డి పేరిట నమోదు అయి ఉందని పోలీసులు గుర్తించారు.

ఫామ్ హౌస్‌లో మొత్తం పదిమంది ఉన్నట్లు పోలీసులు తెలిపారు. వారిలో తొమ్మిది మంది పురుషులు కాగా ఒకరు మహిళ ఉన్నారు. వీరంతా మద్యం సేవిస్తూ, డ్రగ్స్ వినియోగిస్తూ పార్టీ చేసుకుంటున్నట్లు పోలీసులు గుర్తించారు. అక్కడ హుక్కా కూడా వినియోగించినట్లు పోలీసులు చెప్పారు. దాడి సమయంలో ఫామ్ హౌస్‌లో భారీగా మద్యం బాటిళ్లు, కొంత మత్తు పదార్థం కూడా కనిపించాయని తెలిపారు.

పోలీసులు అక్కడే డ్రగ్స్ కిట్ ద్వారా పరీక్షలు నిర్వహించారు. ఆ పరీక్షల్లో ఐదుగురికి డ్రగ్స్ వినియోగించినట్లు గుర్తించారు. మరింత స్పష్టత కోసం వారిని ఆసుపత్రికి తరలించి రక్త నమూనాలు సేకరించారు. ఆ తరువాత నిర్వహించిన పరీక్షల్లో ఆరుగురికి డ్రగ్స్ పాజిటివ్ వచ్చినట్లు పోలీసులు వెల్లడించారు. ఈ జాబితాలో మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి కూడా ఉన్నట్లు పేర్కొన్నారు.

డ్రగ్స్ పాజిటివ్ వచ్చిన వారిలో అర్జున్ రెడ్డి, కౌశిక్ రవి, రితేష్ రెడ్డి, నమిత్ శర్మ, పైలట్ రోహిత్ రెడ్డి, అలాగే ఏలూరు ఎంపీ పుట్టా మహేశ్ కుమార్ ఉన్నారని పోలీసులు వెల్లడించారు. మొదట నిర్వహించిన ర్యాపిడ్ టెస్టులో ఎంపీ పుట్టా మహేశ్‌కు నెగిటివ్ వచ్చినప్పటికీ ఆసుపత్రిలో నిర్వహించిన రక్త పరీక్షలో పాజిటివ్ వచ్చినట్లు ఈగల్ ఎస్పీ గిరిధర్ తెలిపారు.

హాస్పిటల్‌లో నిర్వహించే పరీక్షలను అధికారికంగా పరిగణించాల్సి ఉంటుందని ఆయన చెప్పారు. ఆ పరీక్షల ప్రకారం ఎంపీ కూడా డ్రగ్స్ తీసుకున్నట్లు నిర్ధారణ అయ్యిందని తెలిపారు. దీంతో ఈ ఘటనలో రాజకీయ వర్గాల్లో పెద్ద చర్చ ప్రారంభమైంది. ముందుగా ఎంపీ కేవలం సమావేశానికి మాత్రమే హాజరయ్యారని ప్రచారం జరిగినప్పటికీ తాజా పరీక్షల ఫలితాలతో పరిస్థితి మారిపోయిందని పోలీసులు పేర్కొన్నారు.

ఇక డ్రగ్స్ నెగిటివ్ వచ్చిన వారిలో రమేష్, శ్రవణ్ కుమార్, విజయకృష్ణ, సిలివేరి శరత్ కుమార్, ప్రియాంక రెడ్డి ఉన్నట్లు పోలీసులు తెలిపారు. వీరిపై తదుపరి విచారణ కొనసాగుతోందని చెప్పారు. పార్టీలో పాల్గొన్న అందరినీ కోర్టు ఎదుట హాజరు పరుస్తామని అధికారులు వెల్లడించారు.

ఫామ్ హౌస్‌లో పోలీసులు విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. రాత్రి 9:30 గంటల నుంచి తెల్లవారుజామున 2 గంటల వరకు అక్కడ సోదాలు కొనసాగినట్లు సమాచారం. ఈ తనిఖీల్లో పెద్ద సంఖ్యలో మద్యం బాటిళ్లు, అలాగే సుమారు రెండు గ్రాముల వైట్ పౌడర్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ పౌడర్‌పై కూడా ఫోరెన్సిక్ పరీక్షలు నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు.

ఈ ఘటనపై చేవెళ్ల డీసీపీ యోగేశ్ గౌతమ్ కూడా స్పందించారు. డ్రగ్స్ పార్టీ సమాచారం అందడంతో వెంటనే పోలీసు బృందాలు అక్కడికి వెళ్లినట్లు చెప్పారు. పోలీసులు ఫామ్ హౌస్‌లోకి ప్రవేశించే సమయంలో తుపాకీ కాల్పుల శబ్దం వినిపించిందని తెలిపారు. వెంటనే కాల్పులు జరిపిన వ్యక్తిని అదుపులోకి తీసుకున్నామని చెప్పారు.

ఈ పార్టీకి సంబంధించిన డ్రగ్స్ ఎక్కడి నుంచి తెచ్చారనే విషయంపై కూడా పోలీసులు విచారణ చేస్తున్నారు. ప్రాథమికంగా ఈ మత్తు పదార్థాలను సిమ్లా ప్రాంతం నుంచి తెచ్చినట్లు సమాచారం లభించినట్లు అధికారులు తెలిపారు. దీనిపై మరింత సమాచారం సేకరిస్తున్నామని చెప్పారు.

# ఎన్నికల ముందు బెంగాల్ సీఎం కీలక నిర్ణయం

మొదటిపేజీ తరువాయి

వెల్లడించారు. దీంతో ఇకపై రాష్ట్రంలోని పురోహితులు, ముఅజ్జిన్‌లకు ప్రభుత్వం నుంచి ప్రతినెలా రూ.2 వేల గౌరవ వేతనం అందనుంది.

ఈ నిర్ణయాన్ని సీఎం మమతా బెనర్జీ తన అధికారిక సామాజిక మాధ్యమ ఖాతా ద్వారా వెల్లడించారు. ఈ నిర్ణయం తీసుకోవడం తనకు ఆనందంగా ఉందని ఆమె పేర్కొన్నారు. సమాజంలో ఆధ్యాత్మిక విలువలను నిలబెట్టే విషయంలో పురోహితులు, ముఅజ్జిన్‌లు ఎంతో కీలక పాత్ర పోషిస్తున్నారని ఆమె అన్నారు. వారి సేవలను గుర్తించి ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని చెప్పారు. మత పరమైన కార్యక్రమాలు నిర్వహించడం మాత్రమే కాకుండా సమాజంలో సామరస్యాన్ని పెంపొందించడంలో కూడా పురోహితులు మరియు ముఅజ్జిన్‌లు ముఖ్య పాత్ర పోషిస్తున్నారని సీఎం మమత పేర్కొన్నారు. గ్రామాలు, పట్టణాల్లో ప్రజల ఆధ్యాత్మిక జీవితాన్ని సక్రమంగా కొనసాగించడంలో వారు చేస్తున్న సేవలు ప్రశంసనీయం అని అన్నారు. అందుకే వారికి ప్రభుత్వం నుంచి గౌరవ వేతనం అందిస్తున్నామని వివరించారు.

ఇప్పటికే గౌరవ వేతనం పొందుతున్న వారితో పాటు తాజాగా దరఖాస్తు చేసిన పురోహితులు, ముఅజ్జిన్‌ల అభ్యర్థనలను కూడా ప్రభుత్వం పరిశీలించినట్లు మమత తెలిపారు. కొత్తగా వచ్చిన అన్ని దరఖాస్తులను ఆమోదించినట్లు వెల్లడించారు. అర్హులైన వారికి ప్రభుత్వం నుంచి గౌరవ వేతనం అందేలా చర్యలు తీసుకుంటామని ఆమె చెప్పారు. ఈ సందర్భంగా మత సామరస్యం గురించి కూడా సీఎం మమత ప్రస్తావించారు. రాష్ట్రంలో అన్ని మతాల ప్రజలు కలిసి సఖ్యంగా జీవించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆమె అన్నారు. మత సామరస్యాన్ని కాపాడటం తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యాల్లో ఒకటని పేర్కొన్నారు. ప్రతి మతం, ప్రతి సంప్రదాయం గౌరవించబడే వాతావరణం ఏర్పడేలా ప్రభుత్వం పనిచేస్తోందని చెప్పారు. పురోహితులు మరియు ముఅజ్జిన్‌లు మన సమాజంలోని ఆధ్యాత్మిక సంప్రదాయాలను కాపాడే సంరక్షకులని మమత అభివర్ణించారు. తరతరాలుగా కొనసాగుతున్న ఆధ్యాత్మిక వారసత్వాన్ని సంరక్షించడంలో వారు కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. అందుకే వారికి ప్రభుత్వం నుంచి గౌరవ వేతనం అందించడం అవసరమని భావించామని తెలిపారు. ఈ నిర్ణయం ఎన్నికల షెడ్యూల్ ప్రకటించబడకముందే వెలువడటం రాజకీయంగా కూడా చర్చనీయాంశంగా మారింది. కేంద్ర ఎన్నికల సంఘం అదే రోజు తర్వాత బంగాల్ అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్‌ను ప్రకటించింది. ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన వెంటనే ఎన్నికల ప్రవర్తన నియమావళి అమల్లోకి వచ్చింది.

అదే సమయంలో సీఎం మమత మరో ముఖ్య ప్రకటన కూడా చేశారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు మరియు పెన్షనర్లకు సంబంధించిన కరవు భత్యం బకాయిలు చెల్లిస్తామని తెలిపారు. ఆర్ఓపీఏ 2009 కింద ఉన్న డీఏ బకాయిలను ఈ నెల నుంచే అందజేస్తామని ప్రకటించారు. ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు చాలా కాలంగా డీఏ బకాయిల కోసం ఎదురుచూస్తున్నారని మమత అన్నారు. వారికి ఇచ్చిన హామీలను ప్రభుత్వం నెరవేర్చుతోందని తెలిపారు. రాష్ట్ర ఆర్థిక శాఖ జారీ చేసిన నోటిఫికేషన్ ప్రకారం డీఏ బకాయిల చెల్లింపులు ప్రారంభమవుతాయని చెప్పారు.

ప్రభుత్వ విద్యాసంస్థల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు, నాన్ టీచింగ్ సిబ్బంది కూడా ఈ బకాయిలను పొందుతారని మమత వివరించారు. అలాగే గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీలు మరియు స్థానిక సంస్థల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు కూడా ఈ బకాయిలు అందుతాయని తెలిపారు. అదేవిధంగా ప్రభుత్వానికి అనుబంధంగా పనిచేస్తున్న ఎయిడెడ్ విద్యా సంస్థల సిబ్బంది కూడా ఈ చెల్లింపుల ప్రయోజనం పొందుతారని చెప్పారు. ఇప్పటికే రిటైర్ అయిన ఉద్యోగులకు కూడా ఈ డీఏ బకాయిలు చెల్లిస్తామని ఆమె పేర్కొన్నారు. "మామాటీమనుష్" అనే నినాదంతో తమ ప్రభుత్వం పనిచేస్తోందని మమత అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. ఉద్యోగులు, పెన్షనర్లకు ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నామని తెలిపారు. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయాలు ప్రజలకు ఉపశమనం కలిగిస్తాయని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. ఉద్యోగులు మరియు పెన్షనర్ల ఆర్థిక పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నామని చెప్పారు.

మొత్తం మీద ఎన్నికల షెడ్యూల్‌కు ముందే సీఎం మమత చేసిన ఈ ప్రకటనలు రాజకీయ వర్గాల్లో చర్చకు దారి తీసాయి. పురోహితులు, ముఅజ్జిన్‌లకు గౌరవ వేతనం పెంపుతో పాటు ఉద్యోగులకు డీఏ బకాయిలు చెల్లింపు నిర్ణయం కూడా ప్రాధాన్యం సంతరించుకుంది. రాబోయే అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఈ నిర్ణయాలు రాజకీయంగా కూడా ప్రభావం చూపే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు. ఎన్నికల ప్రచారం ప్రారంభమయ్యే ముందు తీసుకున్న ఈ నిర్ణయాలపై ప్రతిపక్ష పార్టీల ప్రతిస్పందన ఎలా ఉంటుందన్నది ఇప్పుడు ఆసక్తిగా మారింది.

# ఫామ్ హౌస్‌లో డ్రగ్స్ పార్టీ గుట్టురట్టు.. 11 మంది అరెస్ట్

- **బిఆర్ఎస్ నేత రోహిత్ రెడ్డి ఫామ్ హౌస్‌లో డ్రగ్స్ పార్టీ**
- **ఫామ్‌హౌస్ వద్ద కాల్పులు**

**వికారాబాద్ జిల్లా బ్యూరో 15(ప్రజాక్షేత్రం)**

రంగారెడ్డి జిల్లాలోని మొయినాబాద్‌లో జరిగిన ఫామ్ హౌస్ పార్టీపై పోలీసులు నిర్వహించిన సోదాలు తెలంగాణ వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారాయి. డ్రగ్స్ వినియోగం, విదేశీ మద్యం, అలాగే పోలీసులపై కాల్పులు జరిగాయని ఆరోపణలు రావడంతో ఈ వ్యవహారం హాట్ టాపిక్‌గా మారింది. ఈ ఘటనకు సంబంధించి పోలీసులు మొత్తం 11 మందిని అరెస్టు చేసి కేసు నమోదు చేశారు. ముఖ్యంగా డ్రగ్స్ వినియోగం బయట పడటంతో ఎన్డీపీఎస్ చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు.

**ఫామ్‌హౌస్‌పై పోలీసుల దాడి...**

మొయినాబాద్ ప్రాంతంలోని పంజుగుల రోహిత్ రెడ్డి ఫామ్ హౌస్‌లో లగ్జరీ పార్టీ జరుగుతున్నట్లు సమాచారం అందడంతో పోలీసులు అక్కడికి చేరుకున్నారు. పోలీసులు అక్కడికి వెళ్లిన సమయంలో ఫామ్ హౌస్‌లో భారీ పార్టీ జరుగుతున్నట్లు గుర్తించారు. స్విమ్మింగ్ పూల్ వద్ద ప్రత్యేకంగా పార్టీ ఏర్పాటు చేసి మద్యం సేవిస్తున్నట్లు అధికారులు దర్యాప్తులో తేలింది. పార్టీలో పాల్గొన్న వారిలో మొత్తం 10 మంది పురుషులు, ఒక మహిళ ఉన్నట్లు మొయినాబాద్ పోలీస్ స్టేషన్ సబ్‌ఇన్‌స్పెక్టర్ నయాముద్దీన్ తన ఫిర్యాదులో పేర్కొన్నారు. పోలీసులు తనిఖీలు నిర్వహించగా డ్రగ్స్, విదేశీ మద్యం వినియోగించినట్లు ఆధారాలు లభించాయి.

**పోలీసులపై కాల్పుల ఆరోపణ..**

ఈ ఘటనలో మరో సంచలన అంశం బయటపడింది. పోలీసులు ఫామ్‌హౌస్ వద్దకు వెళ్లిన సమయంలో కాల్పులు జరిగాయని సబ్‌ఇన్‌స్పెక్టర్ నయాముద్దీన్ తన ఫిర్యాదులో ప్రస్తావించారు. కాల్పుల ఘటన నేపథ్యంలో పోలీసులు ఫామ్ హౌస్‌ను పూర్తిగా తనిఖీ చేశారు. తనిఖీల్లో భాగంగా జర్మనీకి చెందిన 32వ రివాల్వర్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అదేవిధంగా ఒక లైవ్ రౌండ్, నాలుగు ఖాళీ కార్ట్రిడ్జ్‌లను కూడా పోలీసులు సీజ్ చేశారు. ఈ అంశం కేసును మరింత తీవ్రంగా మార్చింది.

**డ్రగ్స్ స్వాధీనం..**

పార్టీలో పాల్గొన్న వ్యక్తుల నుంచి డ్రగ్స్ కూడా స్వాధీనం చేసుకోవడం సంచలనంగా మారింది. ముఖ్యంగా డ్రైవర్ సిల్వరి శరత్ కుమార్ వద్ద నుంచి కొకైన్ స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. స్వాధీనం చేసుకున్న కొకైన్ బరువు 0.26 గ్రాములు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. పోలీసుల ప్రాథమిక విచారణలో బెంగళూరుకు చెందిన ఓ అడ్వకేట్ ఈ డ్రగ్స్ తీసుకువచ్చారు. అతడే పార్టీకి డ్రగ్స్ సరఫరా చేసినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు.

**డ్రగ్స్ పరీక్షల్లో పాజిటివ్..**

పార్టీలో పాల్గొన్న వారికి డ్రగ్ పరీక్షలు నిర్వహించగా ఆరుగురికి పాజిటివ్ వచ్చినట్లు ఈగల్ ఎస్పీ వెల్లడించారు. ఈ కేసులో మొత్తం 11 మందిని పోలీసులు అరెస్టు చేశారు. ఫస్ట్ ఇన్ఫర్మేషన్ రిపోర్ట్ (FIR)లో పలువురు నిందితుల పేర్లను చేర్చారు. వీరందరిని పోలీసులు అదుపులోకి తీసుకుని విచారణ చేస్తున్నారు.







**విదేశీ మద్యం స్వాధీనం..**

పార్టీలో భారీగా విదేశీ మద్యం వినియోగించినట్లు పోలీసులు గుర్తించారు. ఫామ్‌హౌస్‌లో నిర్వహించిన తనిఖీల్లో మొత్తం 48 బీర్ బాటిళ్లు స్వాధీనం చేసుకున్నారు. అదనంగా ఖరీదైన విదేశీ మద్యం బ్రాండ్ల బాటిళ్లను కూడా పోలీసులు సీజ్ చేశారు. స్విమ్మింగ్ పూల్ వద్ద ప్రత్యేకంగా పార్టీ ఏర్పాటు చేసి వీటిని వినియోగించినట్లు పోలీసుల దర్యాప్తులో తేలింది.

**ఎన్డీపీఎస్ చట్టం కింద కేసు..**

డ్రగ్స్ స్వాధీనం కావడం, డ్రగ్ పరీక్షల్లో పాజిటివ్ రావడం వంటి అంశాల కారణంగా పోలీసులు NDPS (నార్కోటిక్ డ్రగ్స్ అండ్ సైకోట్రోపిక్ సబ్‌స్టాన్సెస్) చట్టం కింద కేసు నమోదు చేశారు. ఈ చట్టం కింద డ్రగ్స్ వినియోగం, నిల్వ, సరఫరా వంటి అంశాలకు కఠిన శిక్షలు విధించనున్నారు.

**డ్రగ్స్ సరఫరాపై ఆరా..**

ఈ కేసులో మరిన్ని అంశాలు బయటపడే అవకాశం ఉందని పోలీసులు భావిస్తున్నారు. డ్రగ్స్ ఎక్కడి నుంచి వచ్చాయి, ఎవరు సరఫరా చేశారు, మరెవరైనా ఇందులో భాగస్వాములు ఉన్నారా అనే విషయాలపై పోలీసుల దర్యాప్తు కొనసాగుతోంది. పార్టీ నిర్వహణ, ఆయుధం వినియోగం, డ్రగ్స్ వినియోగం వంటి అంశాలన్నింటినీ పోలీసులు సమగ్రంగా పరిశీలిస్తున్నారు. అవసరమైతే మరిన్ని అరెస్టులు కూడా జరిగే అవకాశం ఉందని అధికారులు తెలిపారు..



## పారిశుధ్య కార్మికులకు పిపి కిట్లు పంపిణీ

**బూర్గంపాడు మార్చి 15(ప్రజాక్షేత్రం**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం సారపాక మేజర్ గ్రామపంచాయతీ లో పనిచేసేటటువంటి పరిశుద్ధ కార్మికులకు పిపి కిట్లు అందజేసిన సారపాక సర్పంచ్ కిషోర్ శివరాం నాయక్,ఉప సర్పంచ్ కన్నెదారి రమేష్,పంచాయతీ కార్యదర్శి మహేష్,పాలకవర్గ సభ్యులు అందజేశారు.ఈ సందర్భంగా అయితే కార్మికులను ఉద్దేశించి సర్పంచ్ మాట్లాడుతూ సారపాక గ్రామం ఇంత సుందరంగా ఉంది అంటే అది ముఖ్యంగా పంచాయితీ పారిశుద్ధ కార్మికుల కృషి అని తెలియజేశారు.ప్రతిరోజు ఉదయం గ్రామ ప్రజలు లేవకుండానే పంచాయతీ కార్మికులు లేసి వీధులను శుభ్రం చేయడం చెత్తాచెదారం పంచాయతీ ఆటోల ద్వారా తీసుకువెళ్లి ఊరి బయటపడేయడం వల్లనే ఈరోజు సారపాక సుందరంగా తీర్చిదిద్దబడుతుంది అటువంటి పారిశుద్ధ కార్మికుల యొక్క ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలనలో భాగంగా పారిశుద్ధ కార్మికులకు పిపి కిట్లు అందజేయాలనే లక్ష్యంతో అడుగులు వేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదములు తెలియజేశారు.

## ప్రజావాణికి అధికారులు సకాలంలో హాజరు కావాలి : జిల్లా కలెక్టర్ అంకిత్.

**పినపాక మార్చి 15 (ప్రజాక్షేత్రం):**

మార్చి 16వ తేదీ, సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు సకాలంలో హాజరుకావాలని జిల్లా కలెక్టర్ అంకిత్ తెలిపారు.ప్రజలు తమ తమ సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వక ఫిర్యాదులను సమర్పించాలని సూచించారు. ఉదయం 10.30 గంటలకు ప్రజావాణి కార్యక్రమం ప్రారంభమవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు.సంబంధిత శాఖాధికారులు ప్రజల నుండి అందిన ఫిర్యాదులను వెంటనే



స్వీకరించి,తగిన చర్యలు తీసుకునేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

## బోధన్ లో గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకుల నిర్లక్ష్యంపై సీపీఐ(ఎం) ఆగ్రహం

- **స్పందించని యజమాని.. ఇబ్బందుల్లో వినియోగదారులు**
- **అధికారులకు ఫిర్యాదు చేసినా ఫలితం లేదన్న ఏశాల గంగాధర్**
- **సమస్య పరిష్కారం కాకుంటే ఆందోళన తప్పదు**

**బోధన్, నిజామాబాద్ జిల్లా 15మార్చి(ప్రజాక్షేత్రం) :**

బోధన్ పట్టణంలోని అంగడి బజార్ వద్ద ఉన్న హెచ్‌పీ దీక్షిత్ గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకుల తీరుపై సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఏశాల గంగాధర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉగాది, రంజాన్ పండుగలు సమీపిస్తున్న తరుణంలో వినియోగదారులకు గ్యాస్ సరఫరా చేయకుండా తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆయన ఆరోపించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గ్యాస్ సరఫరాలో ఎలాంటి అంతరాయం లేదని చెబుతున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో పరిస్థితి అందుకు భిన్నంగా ఉందని, పది రోజుల క్రితం బుక్ చేసుకున్న వారికి సైతం సిలిండర్లు అందడం లేదని ఆయన విమర్శించారు. ఆన్‌లైన్‌లో బుక్ చేసుకున్న వారికి ఓటీపీలు వస్తున్నా, ఇంటికి సిలిండర్లు సరఫరా చేయడంలో ఏజెన్సీ యజమాని తీవ్ర జాప్యం చేస్తున్నారని అడిగితే ఆదివారం సెలవని సాకులు చెబుతూ కాలయాపన చేస్తున్నారని గంగాధర్ మండిపడ్డారు. గ్యాస్ కోసం ఫోన్ చేసినా యజమాని స్పందించడం లేదని, కార్యాలయం కూడా మూసివేసి ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని పేర్కొన్నారు. ఇప్పటికే పట్టణ సీఐ, ఎస్సై, ఎమ్మార్వోలకు ఫిర్యాదు చేసినా ఫలితం లేదని, ఏజెన్సీ వారు నిబంధనలకు విరుద్ధంగా గ్యాస్ ధరలను అధికంగా వసూలు చేస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారుల నిర్లక్ష్యం వల్లే ఏజెన్సీ యజమాని ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని, ఇప్పటికైనా అధికారులు స్పందించి గ్యాస్ సరఫరాను క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేశారు. ఒకవేళ సమస్య పరిష్కారం కాకుంటే సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళనలు, పోరాటాలు నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని, ఏజెన్సీ నిర్వాహకులను ఆయన హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు రాజు, రాములు, పోశెట్టి, సాయిలు, గౌస్ బాయ్, అమీర్, హైమద్ పాషా, సలీం, శ్రీనివాస్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా పాలనలో గ్రామాల అభివృద్ధికి బాటలు

- **నూతన సీసీ రోడ్డును పనులను ప్రారంభించిన సర్పంచ్ మరియు కాంగ్రెస్ నాయకులు**

**కొత్తగూడ మార్చి 15 (ప్రజాక్షేత్రం)**

కొత్తగూడ మండలం రామన్న గూడెం గ్రామ పంచాయతీ పరిధిలోనీ లాడాయి గడ్డ గ్రామస్తుల చిరకాల కోరిక నెరవేరుస్తూ, నూతనంగా నిర్మించిన సీసీ రోడ్డు పనులను * *కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వజ్జ సారయ్య మరియు సర్పంచ్ తేజవత్ పార్వతి దేశ్య నాయక్ పార్టీ నాయకులతో కలిసి ఘనంగా ప్రారంభించారు. గత కొంతకాలంగా ఈ వీధిలో రోడ్డు సరిగా లేక వర్షాకాలంలో బురదమయంగా మారి, రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని గ్రామస్తులు నాయకుల దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన సర్పంచ్, ప్రత్యేక నిధులతో నాణ్యమైన సీసీ రోడ్డు నిర్మాణాన్ని పూర్తి చేయించారు.

**కార్యక్రమ విశేషాలు:**

రిబ్బన్ కటింగ్: సర్పంచ్ మరియు కాంగ్రెస్ పార్టీ మండల/గ్రామ స్థాయి నాయకులు సంయుక్తంగా కొబ్బరికాయలు కొట్టి క రోడ్డు నిర్మాణం ప్రారంభం చేశారు

**ప్రజా సంక్షేమమే ధ్యేయం:**

ఈ సందర్భంగా సర్పంచ్ తేజవత్ పార్వతి దేశ్య నాయక్ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో గ్రామాల అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నామని, ప్రతి గల్లీలో మౌలిక సదుపాయాల కల్పనే తమ లక్ష్యమని పేర్కొన్నారు.

**నాణ్యతకు ప్రాధాన్యం:**

రోడ్డు నిర్మాణంలో ఎక్కడా రాజీ పడకుండా నాణ్యతా ప్రమాణాలు పాటించామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు బానోత్ రూపు సింగ్ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి ఈర్పా రాజేశ్వర్ రావు గ్రామ కమిటీ ప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు. తమ సమస్యను పరిష్కరించినందుకు వార్డు ప్రజలు సర్పంచ్‌కు మరియు కాంగ్రెస్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.





## సోంపల్లి గ్రామంలో అంగరంగ వైభవంగా ముస్తాబైన ముత్యాలమ్మ తల్లి గుడి

- **మొక్కుబడులు సమర్పించుకుంటున్న భక్తులు**

**బూర్గంపాడు మార్చి 15(ప్రజాక్షేత్రం):**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,బూర్గంపాడు మండలం,సోంపల్లి గ్రామంలో ముత్యాలమ్మ తల్లి గుడి అంగరంగ వైభవంగా తయారైనది.గుడి ప్రాంగణంలో సోంపల్లి గ్రామ ప్రజలు మొక్కుబడులు తీర్చుకుంటున్నారు.సోంపల్లి గ్రామ కమిటీ బి ఆర్ ఎస్ పార్టీ యూత్ అధ్యక్షులు నస్కూరి అరవింద స్వామి ఆధ్వర్యంలో ముత్యాలమ్మ తల్లి గుడి ప్రాంగణంలో పెయింటింగ్స్, లైటింగ్స్, ఏర్పాటు చేయడం జరిగింది.అరవింద స్వామి మాట్లాడుతూ గ్రామ ప్రజలు అందరు ఉగాది పండుగ వస్తున్న సందర్భంగా ప్రతి ఒక్క భక్తులు మొక్కు బడులు తీర్చుకోవాలి తెలిపారు.అదేవిధంగా ఆదివారం రోజు నస్కూరి రవణ్ వారి కుటుంబ సమేతంగా తల్లి కి మేకపోతులతో ఊరేగింపుగా వెళ్లి వారి యొక్క మొక్కలను సమర్పించుకున్నారు. ఈ కార్యక్రమంలో నస్కూరి శ్రీనివాసరావు,బాదం పుల్లారెడ్డి, బోరెం శ్రీను,అరవ వీరయ్య,అనిల్,సుమలత, ఆదిలక్ష్మి, ఝాన్సీ,సుజాత,రజిని, సంధ్య, దుర్గ,నరసింహస్వామి,అంజమ్మ, బాలాజీ, వర్ధన్ వంశీ,శిరీష,అశ్వినీ,మరియు ప్రజాక్షేత్రం రిపోర్టర్ నస్కూరి సందీప్ కుమార్ కుటుంబ సమేతంగా పాల్గొన్నారు.



## వ్యాపార రంగానికి మరో అడుగు..

**నాగారం,మార్చి 15(ప్రజాక్షేత్రం):**

ఘట్‌కేసర్ సర్కిల్ పరిధిలోని నాగారం డివిజన్ మెయిన్ రోడ్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీనివాస బేకరీని ఆదివారం ఘనంగా ప్రారంభించారు. కీసర మండలం మాజీ జెడ్పిటిసి ముప్పు రామిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నతరహా వ్యాపారాలు అభివృద్ధి చెందడం ద్వారా స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని తెలిపారు. ప్రాంతీయంగా వ్యాపార రంగం అభివృద్ధి చెందడం ఆనందకరమన్నారు. కార్యక్రమంలో ఘనపురం కొండల్ రెడ్డి, కందాడి యాదం రెడ్డి, మాదిరెడ్డి రాజిరెడ్డి, బుల్లబోయిన ప్రవీణ్ యాదవ్ పాల్గొని నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. స్థానికులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.



## పారిశుద్ధ్య కార్మికులకు ఘనంగా సన్మానించిన గ్రామ సర్పంచ్.

**నారాయణపేట మార్చి 15 (ప్రజాక్షేత్రం):**

మద్దూరు మండలం అచ్చంపల్లి గ్రామపంచాయతీ పారిశుద్ధ కార్మికులకు తెలంగాణ ప్రభుత్వం 99 ప్రజాప్రణాళిక ప్రణాళికలో పొందుపరచిన అభివృద్ధి పనులను పారిశుద్ధ్య కార్మికులు ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు పనులను సమర్ధవంతంగా నిర్వహించారు.ఇందులో భాగంగా ఆదివారం కార్మికులకు గ్రామ సర్పంచ్ పి ఇందిరమ్మ సుదర్శన్ రెడ్డి ఉపసర్పంచ్ జి దేవేంద్రమ్మ. మరియు వార్డు మెంబర్లు గ్రామపంచాయతీ కార్యదర్శి ఎస్ అనిత గ్రామంలోని యువకులు పాల్గొన్నారు



# పదో తరగతి పరీక్షలకు ఆత్మవిశ్వాసంతో సిద్ధం కావాలి

- పరీక్షా కేంద్రాలకు గంట ముందే చేరుకోవాలి
- హాల్ టికెట్‌తో ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం
- (ఆర్‌టీఐ) ఫైట్ ఫర్ సోషల్ జస్టిస్ రాష్ట్ర అధ్యక్షుడు జన్నావుల సురేంద్ర పిలుపు



**బంగారుపాళ్యం,మార్చి 15 (ప్రజాక్షేత్రం):**

వార్షిక పరీక్షలకు హాజరవుతున్న పదో తరగతి విద్యార్థులు తమపై తాము నమ్మకం ఉంచుకుని, ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాసి జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని (ఆర్‌టీఐ) ఫైట్ ఫర్ సోషల్ జస్టిస్ రాష్ట్ర అధ్యక్షుడు జన్నావుల సురేంద్ర పిలుపునిచ్చారు. ఆదివారం ఆయన రాష్ట్ర వ్యాప్తంగా పదో తరగతి పరీక్షలు రాయనున్న విద్యార్థులందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా జన్నావుల సురేంద్ర మాట్లాడుతూ, విద్యార్థి జీవితంలో పదో తరగతి అనేది అత్యంత కీలకమైన మలుపు అని, దీన్ని ఎంతో బాధ్యతగా ఎదుర్కోవాలని సూచించారు. ముఖ్యంగా సమయపాలన విషయంలో విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు. పరీక్షా కేంద్రాలకు అధికారులు నిర్ణయించిన సమయం కంటే కనీసం 30 నుండి 45 నిమిషాల ముందుగానే చేరుకోవడం చాలా అవసరం అని తెలిపారు. చివరి నిమిషంలో హడావిడి పడటం వల్ల మానసిక ఆందోళన పెరిగి తెలిసిన సమాధానాలు కూడా మర్చిపోయే పరిస్థితి ఏర్పడుతుందని, అందుకే ప్రశాంతమైన మనసుతో పరీక్షా హాలులోకి వెళ్లాలని సూచించారు.పరీక్షలంటే భయపడాల్సిన అవసరం లేదని, అవి విద్యార్థుల ప్రతిభను నిరూపించుకునే సువర్ణావకాశమని ఆయన అన్నారు. అనవసరమైన ఒత్తిడికి లోనుకాకుండా, క్రమశిక్షణతో చదివిన విషయాలను ప్రశాంతంగా పేపర్‌పై రాయాలని సూచించారు. "మీరు సాధించే ప్రతి మార్కు మీ తల్లిదండ్రుల కష్టానికి, మీ గురువుల శ్రమకు దక్కే గౌరవం. రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ఫలితాలు సాధించి తమ ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలి" అని ఆయన ఆకాంక్షించారు.పరీక్షల సమయంలో చదువుతో పాటు ఆరోగ్యం కూడా ముఖ్యమని జన్నావుల సురేంద్ర గుర్తుచేశారు. విద్యార్థులు సమయానికి పోషకాహారం తీసుకోవాలని, తగినంత నీరు తాగుతూ, కంటినిండా నిద్రపోవాలని సూచించారు. అప్పుడే మెదడు చురుగ్గా పనిచేసి పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించగలరని తెలిపారు.అదేవిధంగా పదో తరగతి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు హాల్ టికెట్ చూపిస్తే ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించే అవకాశం ఉన్నందున ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని సూచించారు. విద్య ద్వారా సామాజిక న్యాయం, బాధ్యతాయుతమైన పౌరసత్వం సాధ్యమవుతుందని పేర్కొంటూ విద్యార్థులు ధైర్యంగా పరీక్షలను ఎదుర్కొని ఉజ్వల భవిష్యత్తును నిర్మించుకోవాలని కోరారు. చివరగా రాష్ట్రంలోని అన్ని విద్యార్థులకు మరోసారి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రభుత్వ వైఫల్యాలపై మాజీ వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ముఖ్యమంత్రి కి ఘాటు లేఖ.

- రైతు భరోసా నుంచి సాగునీటి వరకు పలు అంశాలపై ప్రభుత్వాన్ని నిలదీత.

**వనపర్తి,మార్చి 15(ప్రజాక్షేత్రం):**

రాష్ట్ర ప్రభుత్వ పనితీరుపై మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. ఆదివారం తన స్వగృహంలో నిర్వహించిన పత్రికా సమావేశంలో మాట్లాడిన ఆయన, ముందుగా ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం నియోజకవర్గంలోని పలు సమస్యలను ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి దృష్టికి లేఖ ద్వారా తీసుకెళ్లినట్లు తెలిపారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ప్రశ్నిస్తే అధికారులు అడ్డుకోవడం రాజ్యాంగ విరుద్ధమని నిరంజన్ రెడ్డి అన్నారు. అధికారులు ప్రజల పక్షాన నిలబడాల్సిందిపోయి రాజకీయ నాయకుల కొమ్ముకాయడం తగదని విమర్శించారు. సంక్షేమ పథకాలు అమలు కాకపోతే ప్రజలు తిరగబడటం వారి హక్కు అని స్పష్టం చేశారు. ప్రశ్నించే వారిపై కేసులు పెట్టడాన్ని తీవ్రంగా ఖండించారు. రైతు భరోసా అమలుకు రూ.9 వేల కోట్లు సిద్ధంగా ఉన్నాయని చెప్పి మూడు సీజన్లు గడిచినా అమలు చేయలేదని నిరంజన్ రెడ్డి ఆరోపించారు. సీఎం ప్రకటనలు హాస్యాస్పదంగా మారాయని, రైతులు రైతు భరోసాపై ఆశలు వదులుకున్నారని అన్నారు. సకాలంలో కరెంట్, యూరియా సరఫరా చేయకపోవడంతో పంటలు ఎండిపోతున్నాయని, ఇది ప్రభుత్వ అసమర్థతకు నిదర్శనమని మండిపడ్డారు. సోషల్ మీడియాలో ప్రభుత్వ వైఫల్యాలను ప్రస్తావించిన వారిపై కేసులు పెట్టడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని విమర్శించారు . శ్రీధర్ రెడ్డి హత్య కేసు రెండున్నర సంవత్సరాలు గడిచినా తేల్చకపోవడం ప్రభుత్వ వైఫల్యమని నిరంజన్ రెడ్డి అన్నారు. ఈ కేసులో పోలీసులు అధికార పార్టీకి తొత్తులుగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. వారం రోజుల్లో కేసును ఛేదించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. మున్సిపల్ పాలన పూర్తిగా విఫలమైందని నిరంజన్ రెడ్డి విమర్శించారు. పట్టణ పరిసరాలు చెత్తతో నిండిపోయి దుర్గంధం వెదజల్లుతున్నాయని, రోడ్ల విస్తరణ పనులు పూర్తి చేయలేకపోతున్నారని అన్నారు. అన్ని వసతులతో నిర్మించిన టౌన్ హాల్‌ను ఇప్పటివరకు ప్రారంభించకపోవడం పాలకుల అసమర్థతకు నిదర్శనమని చెప్పారు. రోడ్ల విస్తరణ చేపట్టిన ప్రాంతాల్లో ఆక్రమణలు జరుగుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. సాగునీటి ప్రాజెక్టుల విషయంలో కూడా ప్రభుత్వం విఫలమైందని నిరంజన్ రెడ్డి విమర్శించారు. రామన్నగట్టు రిజర్వాయర్‌కు శంకుస్థాపన చేసినప్పటికీ పనులు ముందుకు సాగకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యమని అన్నారు. డి 5, డి 8 కాలువలను ఆధునీకరించడం ద్వారా సాగునీటి సామర్థ్యం పెంచే అవకాశం ఉన్నప్పటికీ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేయడం లేదన్నారు. ఇరిగేషన్ చీఫ్ అందుబాటులో లేకపోవడంతో సాగునీటి వ్యవస్థ అస్తవ్యస్తంగా మారిందని పేర్కొన్నారు. గతంలో 7 టీఎంసీల సామర్థ్యం ఉన్న ఎదుల రిజర్వాయర్‌ను రెండేళ్లలో పూర్తి చేశామని, కానీ 2 టీఎంసీల సామర్థ్యం ఉన్న రామన్నగట్టు రిజర్వాయర్‌ను ఇప్పటి మంత్రులు పూర్తి చేయలేకపోతున్నారని విమర్శించారు. మెడికల్ కాలేజీ ప్రాంగణంలో యంగ్ ఇండియా స్కూల్ నిర్మాణాన్ని నిలిపివేయాలని నిరంజన్ రెడ్డి డిమాండ్ చేశారు. స్కూల్ నిర్మాణానికి తము వ్యతిరేకం కాదని, అయితే మెడికల్ కాలేజీ ఆవరణలో కాకుండా వేరే చోట స్థలం కేటాయించి నిర్మించాలని సూచించారు. భవిష్యత్ తరాల విద్యార్థుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని మెడికల్ కాలేజీకి విశాల స్థలం కేటాయించినట్లు గుర్తుచేశారు.





రాజపేట నుంచి పానగల్ రోడ్డును కలుపుతూ సుమారు 9 కిలోమీటర్ల బైపాస్ రోడ్డుకు గతంలో టెండర్లు పిలిచి పనులు ప్రారంభించినప్పటికీ ప్రస్తుతం అవి నిలిచిపోయాయని ఆయన విమర్శించారు. ఈ బైపాస్ రోడ్డును వెంటనే పూర్తి చేయాలని ముఖ్యమంత్రికి లేఖ రాస్తున్నట్లు తెలిపారు. పెబ్బేర్ సంత స్థల వివాదాన్ని రాజకీయ లాభాల కోసం ఉపయోగించుకున్నారని నిరంజన్ రెడ్డి ఆరోపించారు. న్యాయస్థానాలు పలుమార్లు ప్రైవేట్ యజమానులకు అనుకూలంగా తీర్పు ఇచ్చినా ప్రజలను తప్పుదోవ పట్టించారని అన్నారు. నెల రోజుల్లో సమస్యను పరిష్కరిస్తామని చెప్పిన నాయకులు మాట నిలబెట్టుకోలేకపోయారని విమర్శించారు. యజమానులకు హక్కుల్లేవని ప్రచారం చేసిన వారు ఇప్పుడు వారికి రింగ్ రోడ్డువద్ద ప్రత్యామ్నాయ స్థలం ఇవ్వడానికి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. ఈ పత్రిక సమావేశంలో గట్టు యాదవ్,వాకిటి శ్రీధర్, నందిమల్ల అశోక్,లక్ష్మారెడ్డి,ఎద్దుల కరుణశ్రీ, కృష్ణా నాయక్,రఘుపతి రెడ్డి, భీమన్న, కర్రెస్వామి, తిరుపతయ్య,మాణిక్యం, పెద్దింటి వెంకటేష్,దిలీప్ రెడ్డి,శివరామ్ రెడ్డి,గౌడ్ నాయక్,రాజశేఖర్, సూర్యవంశం గిరి,చంద్రశేఖర్, చిట్యాల రాము,తోట శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# మన్నె జీవన్ రెడ్డి కీ శుభాకాంక్షలు తెలిపిన దేవరకద్ర ఎమ్మెల్యే జిఎంఆర్

**మహబూబ్ నగర్ మార్చి15 (ప్రజాక్షేత్రం):**

హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ సెక్రటరీగా ఎన్నికైన మన్నె జీవన్ రెడ్డిని నివాసంలో కలిసి దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మహబూబ్ నగర్ జిల్లాలో ఎంతో నైపుణ్యత కలిగిన యువ క్రికెటర్లు ఉన్నారని, వారిలోని నైపుణ్యతను వెలికి తీసి,వారికి అవకాశాలు కల్పించేందుకు కృషి చేయాలని ఎమ్మెల్యే జియంఆర్ కోరారు.




# ఏసిఎఫ్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

**రాజేంద్రనగర్, మార్చి 15(ప్రజాక్షేత్రం):**

రాజేంద్రనగర్ జిహెచ్ఎంసి సర్కిల్ బండ్లగూడ జాగిర్, కిస్మత్పూర్, హైదర్ షాకోట కిస్మత్పూర్ గిరిదారి అవిఘ్న అపార్ట్‌మెంట్‌లో లెట్స్ హెల్ప్ సంవన్ ఎన్జీవో సభ్యులు నికిత, రమీజ్ ఆల్ కాలనీ ఫెడరేషన్ (ఏసిఎఫ్) ఆధ్వర్యంలో ఆదివారం మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ సి ఎఫ్ సభ్యులు తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారులకు సహాయం చేయాలని ఆలోచనతో దాతలు ముందుకు రావాలని వారు విజ్ఞప్తి చేశారు. ప్రతి ఏటా ఇలాంటి రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ఎ సి ఎఫ్ సభ్యులు పేర్కొన్నారు. ఏ సి ఎఫ్ సభ్యులు వినయ్ పద్మనాభం, మహేందర్ రెడ్డి, విజయ్ ఎక్కువసార్లు రక్తదానం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ సి ఎఫ్ అధ్యక్షుడు వినయ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి నరేందర్ బాబు, ఏసిఎఫ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.






# నూతన గృహప్రవేశంలో పాల్గొన్న పట్నం అవినాష్ రెడ్డి

- మాచన్పల్లి గ్రామంలో మన్మరి యాదయ్య ఇంటి గృహప్రవేశం

**షాబాద్ మార్చి 15(ప్రజాక్షేత్రం):**

షాబాద్ మండలంలోని మాచన్పల్లి గ్రామంలో మన్మరి యాదయ్య నూతనంగా నిర్మించిన ఇంటి గృహప్రవేశం కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో షాబాద్ మాజీ జడ్పిటిసి పట్నం అవినాష్ రెడ్డి పాల్గొని గృహ యజమానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గృహ యజమాని కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. నూతన గృహంలో సుఖశాంతులు, ఐశ్వర్యం నెలకొనాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మహేందర్ రెడ్డి,తల్లారి సత్తయ్య, గోపాల్ నాయక్,జైపాల్ యాదవ్, మహేందర్,శేఖర్,రాములు, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



# కోట్లు విలువైన ప్రభుత్వ భూమికి 'హైడ్రా' ఫెన్సింగ్

- రూ. 250 కోట్ల విలువైన భూమిని కాపాడిన హైడ్రా
- 2.34 ఎకరాల ప్రభుత్వ భూమి చుట్టూ హైడ్రా ఫెన్సింగ్

**రాజేంద్రనగర్, మార్చి 15(ప్రజాక్షేత్రం):**

రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ మండలం అత్తాపూర్‌లోని రాంబాగ్ సర్వే నంబరు 354/1, 354/2, 354/3లలో 2.34 ఎకరాల ప్రభుత్వ భూమిని హైడ్రా కాపాడింది. దీని విలువ రూ. 250 కోట్ల వరకూ ఉంటుందని అంచనా చుట్టూ దేవాలయాలు.. మధ్యలో ప్రభుత్వ భూమి ఉంది. ఈ భూమికి ఆనుకుని సిక్కులకు సంబంధించిన సమాధి ఉంది. ఒక వైపు దేవాలయాలకు కేటాయించాలని.. మరో వర్గం సిక్కులకు ఇవ్వాలని స్థానికంగా ఎప్పటి నుంచో వివాదం నెలకొని ఉంది. ఎవరికి వారు తమదంటూ వాధిస్తూ వచ్చారు. ఇటీవల సిక్కులు తమకు ఈ భూమిని కేటాయించాలని కోరుతూ హైకోర్టును ఆశ్రయించారు. ఈ స్థలం విషయంపై సరైన నిర్ణయం తీసుకోవాలని జనవరి నెల 29న జిల్లా కలెక్టర్‌ను హైకోర్టు ఆదేశించింది. ఇందుకు గాను 3 నెలల సమయం ఇచ్చింది. ఈ లోగా సిక్కు మతస్తులు 2.34 ఎకరాల చుట్టూ టిన్ షీట్లతో ప్రహరీ నిర్మించి వారి ఆధీనంలోకి తీసుకున్నారు. దీంతో వివాదం తలెత్తింది. ఇరు వర్గాల మధ్య ఘర్షణ వాతావరణం నెలకొంది.

**హైడ్రా కమిషనర్ పరిశీలన..**

మీడియాలో వచ్చిన కథనాలతో హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ ఇటీవల పరిశీలించారు. ఇరు వర్గాలతో మాట్లాడారు. సంబంధిత పత్రాలను పరిశీలించారు. రెవెన్యూ అధికారులతో సమీక్షించారు. ప్రభుత్వ భూమిగా నిర్ధారించారు. ఫెన్సింగ్ వేసి ప్రభుత్వ భూమిగా పేర్కొంటూ బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. కమిషనర్ ఆదేశాల మేరకు ఆదివారం ఉదయం టిన్ షీట్లతో వేసిన ప్రహరీని తొలగించారు. ఆ వెంటనే 2.34 ఎకరాల చుట్టూ ఫెన్సింగ్ వేశారు. ప్రభుత్వ భూమిగా పేర్కొంటూ హైడ్రా బోర్డులు ఏర్పాటు చేశారు. అక్కడ ఎలాంటి గొడవలు జరగకుండా హైడ్రాతో కలసి పోలీసులు, రెవెన్యూ అధికారులు జాగ్రత్తలు తీసుకున్నారు. సిక్కుల సమాధి ఉన్న స్థలం 366 గజాల స్థలాన్ని వదిలిపెట్టి మిగతా భూమి చుట్టూ ఫెన్సింగ్ వేశారు. దీంతో అక్కడ సమస్య పరిష్కారమైంది. దశాబ్దాల సమస్యకు హైడ్రా పరిష్కారం చూపడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వ భూమిని హైడ్రా కాపాడిందంటూ కొనియాడారు.





# సీతారాంపూర్ గ్రామంలో పారిశుద్ధ కార్మికులకు సన్మానం.

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మార్చి 15(ప్రజాక్షేత్రం):**

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన 99 రోజుల కార్యచరణలో భాగంగా ఆదివారం, మండలపరిధిలోని సీతారాంపూర్ గ్రామపంచాయతీ, ఆవరణలో గ్రామ సర్పంచ్ తోపు కొండ, పావని చెన్నయ్య, మరియు పాలకవర్గం ఆధ్వర్యంలో పంచాయతీలో పనిచేసే కార్మికులకు కిట్లను పంపిణీ చేశారు, అదేవిధంగా సీతారాంపూర్, గ్రామంలో పనిచేసే పారిశుద్ధ కార్మికులకు ఆరోగ్య శిబిరాన్ని ఏర్పాటు చేసి వారికి తగిన మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, తోపుకొండ పావని చెన్నయ్య, గ్రామ ఉపసర్పంచ్, గ్రామ కార్యదర్శి మల్లేష్ గౌడ్, మని, చింటెట్టి, గ్రామ ప్రజలు, యువకులు నాయకులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## పోతుగల్ లో పారిశుద్ధ కార్మికులకు ఘన సన్మానం

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మార్చి 15(ప్రజాక్షేత్రం):**

రంగారెడ్డి జిల్లా షాబాద్ మండల పరిధిలోని పోతుగల్ గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల కార్యచరణలో భాగంగా ఆదివారం పోతుగల్ గ్రామ పంచాయతీ ఆవరణలో పారిశుద్ధ కార్మికుల గ్రామ సర్పంచ్ పామేనా నరసింహులు, ఉప సర్పంచ్, నేరెట్ల సావిత్రి, మరియు పాలకవర్గం, ఘనంగా సన్మానించారు. అదేవిధంగా పారిశుద్ధ కార్మికులకు కిట్లను పంపిణీ చేశారు. పారిశుద్ధ కార్మికుల ఆరోగ్యం కోసం ప్రత్యేక ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు. అనంతరం గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ గ్రామాన్ని స్వచ్ఛందంగా ఉంచడంతో కార్మికుల పాత్ర చాలా కీలకమైనది సర్పంచ్ కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్, గ్రామ కార్యదర్శి అశోక్, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు, యువకులు నాయకులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## కంటి చూపు జాగ్రత్త: డా. భాగ్య శేఖర్ గౌడ్

**శంకర్‌పల్లి మార్చి 15(ప్రజాక్షేత్రం):**



మొబైల్ ఫోన్లు, కంప్యూటర్ల తెరలను అదేపనిగా రోజులో ఎక్కువ సమయం చూస్తుండటంతో కంటిచూపుపై ప్రభావం పడుతోంది. కంటి సమస్యలతో చాలామంది సతమతమవుతున్నారు. రక్తపోటు, మధుమేహం ఉన్నవారికి నీటికా సులు (గ్లకోమా) ఏర్పడి చూపు మందగిస్తుంది. 40 ఏళ్లకు పైబడిన కంటి జబ్బులున్న వారికి అవగాహన కల్పిస్తారు. వికారాబాద్, ఉమ్మడి మెదక్ జిల్లాల్లో పలువురు గ్లకోమాతో బాధపడుతున్నారు. వాహన డ్రైవర్లు, ప్రభుత్వ ఉద్యోగులకు కంటి పరీక్షలు చేస్తున్నారు. తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సంగారెడ్డి జిల్లా ప్రభుత్వ ఆస్పత్రి కంటి వైద్య నిపుణుడు భాగ్యశేఖరౌడ్ వివరించారు.

**ఎవరికి, ఎలా వస్తుంది?**

40 ఏళ్లకు పైబడిన వారికి గ్లకోమా కంటి సమస్య వేధిస్తోంది. ప్రధానంగా బీపీ, షుగర్ తోపాటు దీర్ఘకాలిక వ్యాధి గ్రస్థులకు సులభంగా వస్తోంది. తలనొప్పి, వాంతులు కాంతి చుట్టూ ఇంద్రధనుస్సు వల యాలు కనిపిస్తే గ్లకోమా వచ్చినట్లే. క్రమంగా కంటి చూపు మందగిస్తోంది. కళ్లు ఎర్ర బారి నీళ్లొస్తాయి. జన్యుపరంగా వచ్చే వ్యాధి. కంటి నరం దెబ్బతినడం వల్ల సమస్య పెద్దదవుతుంది. లేజర్ సర్జరీ చేస్తారు.

**తీసుకోవాల్సిన జాగ్రత్తలు**

ఆకుకూరలు, పండ్లు, చేపలు, కోడిగుడ్లు, నట్స్, సమతుల ఆహారం తీసుకోవాలి. వైద్యులు సూచిస్తే అద్దాలు పెట్టుకోవాలి. ఫోన్లు, కంప్యూటర్ల తెరలను చూసే సమయాన్ని తగ్గించుకోవాలి. ధూమపానం, మద్యపానం చేయొద్దు. పడుకునే టపుడు తల కింద కొద్ది ఎత్తులో దిండు పెట్టుకోవాలి.

## డోన్ బోస్కో హైస్కూల్లో ఇఫ్తార్ విందు ఏర్పాటు

**వలిగొండ మార్చి 15(ప్రజాక్షేత్రం):**

రామన్నపేట పట్టణ కేంద్రంలోని డోన్ బోస్కో హై స్కూల్లో ఆదివారం పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని పాఠశాల కరస్పాండెంట్ చిట్టిబాబు ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రంజాన్ మాసం ఉపవాసం, ప్రార్థనలు, దానం, సహనానికి ప్రతీకగా నిలిచే పవిత్ర కాలమని అన్నారు. మైనార్టీ సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ పి జనార్ధన్ రావు,రామన్నపేటపట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మొహమ్మద్ జమీరుద్దీన్,రామన్నపేట ఈద్గా కమిటీ చైర్మన్ మొహమ్మద్ వహీద్, ఎనిమిదో వార్డు సభ్యులు మొహమ్మద్ అంజత్,బొడ్డు సురేందర్ రావు,మహమ్మద్ మన్సురలి,మొహమ్మద్ అన్వర్ మీర్జా,ఇనాయతుల బేగ్,మహమ్మద్ షఫీ,మొహమ్మద్ రఫీదిన్,మొహమ్మద్ ఖాదీర్, మొహమ్మద్ జానీ ,మొహమ్మద్ తాహిర్,మొహమ్మద్ రిజ్వాన్, మొహమ్మద్ ఆరిఫ్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా పాలన–ప్రగతి ప్రణాళికలో భాగంగా కొంపల్లి సర్కిల్‌లో శానిటేషన్ పనుల తనిఖీ

**కుత్బుల్లాపూర్,మార్చి 15 (ప్రజాక్షేత్రం):**

కొంపల్లితెలంగాణ ప్రభుత్వం చేపట్టిన "ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక" 99 రోజుల కార్యక్రమంలో భాగంగా కొంపల్లి సర్కిల్-56 పరిధిలో నిర్వహిస్తున్న ప్రత్యేక శానిటేషన్ కార్యక్రమాలను సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ శానిటేషన్ అసిస్టెంట్ కమిషనర్ యాదగిరి పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రాంతాల్లో కొనసాగుతున్న శుభ్రత కార్యక్రమాలను ప్రత్యక్షంగా తనిఖీ చేసి, పారిశుధ్య పనులు సమర్థవంతంగా నిర్వహించాలని శానిటేషన్ సిబ్బందికి సూచనలు ఇచ్చారు. ప్రజలకు స్వచ్ఛమైన వాతావరణం కల్పించేందుకు పారిశుధ్య పనులను మరింత క్రమబద్ధంగా నిర్వహించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ డిప్యూటీ ఇంజనీర్ ఎం.తిరుపతి,ఏఈఈ కుమారి కృపా,ఇతర మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



# పెంచిన గ్యాస్ ధరల పెంపుపై నిరసన

- **మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బొల్లారం ప్రశాంత్ రెడ్డి**
- **ముఖ్య అతిథిగా హాజరైన రంగారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు నాగేందర్ రెడ్డి**

**శంకర్‌పల్లి మార్చి 15(ప్రజాక్షేత్రం):**

శంకర్‌పల్లి మండల కేంద్రంలో ప్రధాన చౌరస్తాలో ఆదివారం కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరల పెంపుపై మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బొల్లారం ప్రశాంత్ రెడ్డి ఆధ్వర్యంలో నిరసన చేశారు. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు నాగేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై నిరసన కార్యక్రమంలో పాల్గొని అనంతరం మాట్లాడారు. యుద్ధ పరిస్థితులు నెలకొనే అవకాశాలు ఉన్నాయని తెలిసినా ముందస్తు చర్యలు తీసుకోవడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. యుద్ధాన్ని కారణంగా చూపుతూ వంట గ్యాస్ ధరలను పెంచడం సామాన్య ప్రజలపై మరింత భారాన్ని మోపడం అవుతుందని ఆయన అన్నారు. అంతర్జాతీయ పరిస్థితులను కారణంగా చూపుతూ గృహ అవసరాల గ్యాస్ పై రూ.60, కమర్షియల్ గ్యాస్ పై రూ.114 పెంచడం ప్రజలకు అన్యాయమని పేర్కొన్నారు. ఇప్పటికే నిత్యావసర వస్తువుల ధరలు పెరిగి సామాన్యులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ప్రజల జీవన వ్యయాన్ని తగ్గించే చర్యలు తీసుకోవాల్సిన కేంద్ర ప్రభుత్వం ధరల పెంపుతో ప్రజలపై మరింత భారాన్ని మోపుతోందని విమర్శించారు. వెంటనే వంట గ్యాస్ ధరల పెంపును ఉపసంహరించుకుని ప్రజలకు ఊరట కల్పించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ప్రజలను కలుపుకుని పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. అలాగే ఇరాన్ పై ఇజ్రాయిల్, అమెరికా యుద్ధానికి దిగడం తగదని ఆయన అన్నారు. యుద్ధాలు సమస్యలకు పరిష్కారం కావని, శాంతి చర్చల ద్వారానే సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు. యుద్ధాల కారణంగా అంతర్జాతీయ మార్కెట్లో అస్థిరత నెలకొని నిత్యావసర వస్తువుల ధరలు పెరుగుతున్నాయని తెలిపారు. ఈ నిరసన కార్యక్రమంలో చేవెళ్ల నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మహిపాల్ యాదవ్, జిల్లా యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ సంజయ్, మైలారం రాజు, సత్యనారాయణ, శ్రీను, శశేందర్ రెడ్డి వెంకటేష్, నవీన్, శశికాంత్, ఎజాస్, వెంకటేష్ గౌడ్ ఉన్నారు.






## రంజాన్ సందర్భంగా 13 మజీదుల్లో ఇఫ్తార్ విందు.

- **మత సామరస్యానికి పండుగలు ప్రతీకలు.**
- **మాజీ పార్లమెంటు సభ్యులు రావుల చంద్రశేఖర్ రెడ్డి.**

**వనపర్తి,మార్చి 15 (ప్రజాక్షేత్రం ):**

ముస్లిం సోదరుల పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా మాజీ ఎంపీ రావుల చంద్రశేఖర్ రెడ్డి ఉపవాస దీక్షలు నిర్వహిస్తున్న వారికి ఆదివారం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన స్వయంగా 13 మజీదులను సందర్శించి మత పెద్దల ఆశీస్సులు తీసుకున్నారు. ఉపవాస దీక్షలో ఉన్న ముస్లిం సోదరులకు పండ్లు పంపిణీ చేస్తూ ఇఫ్తార్ విందు అందజేశారు. ప్రతి సంవత్సరం అనవాయితీగా రావుల చంద్రశేఖర్ రెడ్డి ఇఫ్తార్ విందు ఇవ్వడాన్ని మత పెద్దలు అభినందిస్తూ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమం చివరగా జామే మజీదులో ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా రావుల చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ సమాజంలో సకల జనులు సుఖసంతోషాలతో సౌభాగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు. పవిత్ర రంజాన్ మాసంలో ముస్లిం సోదరులు కఠినమైన ఉపవాస దీక్షలు ఆచరిస్తారని ఆయన కొనియాడారు. ఈ ఏడాది ఉగాది, రంజాన్ పండుగలు ఒకేసారి రావడం శుభసూచకమని పేర్కొన్నారు. పండుగలు ప్రజల్లో ఐకమత్యం, సోదరభావాన్ని పెంపొందిస్తాయని అన్నారు. హిందూ, ముస్లిం సోదరులు రెండు పండుగలను శాంతియుతంగా, ఐకమత్యంతో నిర్వహించుకుని మత సామరస్యాన్ని చాటాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులకు ముందస్తుగా రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్,ప్రధాన కార్యదర్శి గంధం పరంజ్యోతి, జోహెబ్ హుస్సేన్,ప్రేమ్ నాథ్ రెడ్డి, ఫజల్,సయ్యద్ జహంగీర్,జాత్రు నాయక్,ఎం.డి.గౌస్,అసద్, ముద్దుసార్,మంద రాము, వహీద్,ఎం.డి.గఫూర్,బాలు నాయుడు,ఇంతియాజ్,మన్నెం తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేటు విద్యా సంస్థలు

- **విచ్చలవిడిగా పర్మిషన్ ఇచ్చిన ఎంఈఓ పై చర్యలు తీసుకోవాలి.**
- **ఎంఈఓ విద్య పర్యవేక్షణ నిర్లక్ష్యం**
- **ప్రైవేట్ విద్యా సంస్థలు ఇష్టానుసారం గా వ్యవహరిస్తున్నారు.**
- **10 క్లాస్ పర్మిషన్ లేకుండానే అడ్మిషన్ చేసుకున్న శ్రీ చైతన్య పాఠశాల పై చర్యలు తీసుకోవాలి.**
- **పిడిఎస్ యు ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి ఖానాపురం రాజేష్.**

**శంకర్ పల్లి మార్చి 15(ప్రజాక్షేత్రం):**

శంకర్ పల్లి మండల కేంద్రంలోని ప్రైవేటు విద్యాసంస్థలు అయినా శ్రీ చైతన్య టెక్నో పాఠశాల, మాస్టర్ మైండ్ స్కూల్, రావుస్ స్కూల్, ఎస్ ఎస్ ఎక్సలెంట్ స్కూల్, ఎందులో కూడా ఫైర్ సేఫ్టీ లేదు, సరైన వెంటిలేషన్ లేదు, పర్మిట్ లేని బస్సులను నడుపుతున్నారని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పిడిఎస్ యు ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి ఖానాపురం రాజేష్ అన్నారు. అదేవిధంగా శ్రీ చైతన్య పాఠశాల హైటెన్షన్ వైర్ల కింద ఉండడంతో దాదాపు 12 సంవత్సరాల తర్వాత పిల్లలకి రేడియేషన్ ప్రభావం పడే అవకాశం ఉంది. దీనివలన విద్యార్థుల భవిష్యత్తు అంధకారం అవుతుంది ఇవన్నీ ఒక ఎత్తు అయితే 10 వ తరగతి పర్మిషన్ లేదు. అయినా అడ్మిషన్స్ తీసుకొని ఇన్ని రోజులు క్లాసులు చెప్పి పరీక్షలు మాత్రం చేవెళ్ల మండల కేంద్రంలోని సెంటర్స్ లలో రాయిస్తున్నారు. ఇలా విద్యార్థులు శంకరిపల్లి మండల పరిధిలోని వివిధ గ్రామాల నుంచి చేవెళ్లకి సమయానికి చేరుకోలేక ఇబ్బందులు ఎదుర్కోరా హడావిడిలో వచ్చేముందు విద్యార్థులకు ఏదైనా జరిగితే ఎవరూ బాధ్యత ఇదంతా శంకర్ పల్లి ఎంఈఓ కి, రంగారెడ్డి జిల్లా విద్యాధికారి కి తెలియకుండానే జరుగుతుందా విద్యార్థి సంఘం నాయకులు బయట పెట్టేంత వరకు తెలుసుకోలేకపోయారు అంటే వారి విద్య పర్యవేక్షణ ఎంత నిర్లక్ష్యంగా ఉందో తేటతెల్లమైంది. వీరి నిర్లక్ష్యం వల్ల ప్రభుత్వ పాఠశాలలో కాకుండా విద్యార్థులు ఇలాంటి పర్మిషన్ లేని పాఠశాలలో అడ్మిషన్ తీసుకొని నానా అవస్థలు పడుతున్నారు. ఇలాంటి అధికారుల వల్ల ప్రభుత్వ పాఠశాలలు మూతపడే స్థాయికి వస్తున్నాయి. కాబట్టి దీని అంతటికి కారణమైన ఎంఈఓ పై ఉన్నతాధికారులు విచారణ జరిపి చర్యలు తీసుకోని రిటైర్మెంట్ బెనిఫిట్స్ కూడా నిలిపివేయాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎస్ యు) గా డిమాండ్ చేస్తున్నాం. ఎలాంటి చర్యలు తీసుకోకపోతే పిడిఎస్ యు విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో అసెంబ్లీని ముట్టడిస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల డివిజన్ ఉపాధ్యక్షుడు అశోక్, కార్యదర్శి బొజ్జి శ్రీకాంత్ అన్నారు.



# కుమ్మరిగూడ గ్రామంలో ఘనంగా మల్లన్నకళ్యాణం,ఎల్లమ్మ బోనాలు.

భక్తి శ్రద్ధల మధ్య వైభవంగా వేడుకలు.

**షాబాద్ మార్చ్ 15(ప్రజాక్షేత్రం):**



కుమ్మరిగూడ గ్రామంలో శ్రీ మల్లన్న స్వామి బోనాలు అత్యంత భక్తి శ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు గ్రామ సర్పంచ్, గ్రామ పెద్దలు, యువత, మహిళలు పెద్ద ఎత్తున హాజరై పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. గ్రామం మొత్తం పండుగ వాతావరణంలో కళకళలాడింది. ఉదయం నుంచే భక్తులు మల్లన్న స్వామి ఆలయానికి చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సంప్రదాయ బద్ధంగా మల్లన్న కళ్యాణం ఘనంగా నిర్వహించగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. కళ్యాణ మహోత్సవం సందర్భంగా పూజారులు వేద మంత్రాల నడుమ ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు కొబ్బరికాయలు కొట్టి, నైవేద్యాలు సమర్పిస్తూ తమ మొక్కులు తీర్చుకున్నారు. అదే విధంగా గ్రామ యువకులు భక్తి ఉత్సాహంతో అగ్గి గుండాలు నిర్వహించి తమ భక్తిని చాటుకున్నారు. అగ్గి గుండాలపై నడుస్తూ మల్లన్న స్వామికి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమాన్ని చూడడానికి పరిసర గ్రామాల నుంచి కూడా భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు. భక్తులు "జై మల్లన్న" అంటూ నినాదాలు చేస్తూ భక్తి వాతావరణాన్ని మరింత ఉత్సాహంగా మార్చారు. పండుగలో భాగంగా మహిళలు సంప్రదాయ దుస్తులతో ఎల్లమ్మ బోనాలు సమర్పించారు. డప్పుల వాయిద్యాల మధ్య బోనాలు తీసుకెళ్తూ భక్తి గీతాలు పాడుతూ ఆలయానికి చేరుకొని దేవతకు నైవేద్యాలు సమర్పించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. చిన్నారులు కూడా సంప్రదాయ వేషధారణలో పాల్గొని పండుగకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. అలాగే గొలుసులు ధరించడం, పోతరాజుల నృత్యాలు, ఊరేగింపులు జాతర వాతావరణాన్ని తలపించాయి. గ్రామంలోని ప్రధాన వీధుల గుండా భక్తులు బోనాలతో ఊరేగింపుగా వెళ్లి ఆలయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా డప్పులు, తాసాలు, వాయిద్యాల నడుమ గ్రామం మొత్తం ఉత్సాహభరితంగా మారింది. పండుగ సందర్భంగా ఆలయాన్ని విద్యుత్ దీపాలతో ప్రత్యేకంగా అలంకరించారు. గ్రామ యువత స్వచ్ఛందంగా ఏర్పాట్లలో పాల్గొని పండుగ విజయవంతం కావడానికి కృషి చేశారు. భక్తుల కోసం తాగునీటి సౌకర్యం, విశ్రాంతి ఏర్పాట్లు కూడా చేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మరియు గ్రామ పెద్దలు పోనిమోని రమేష్ మ్యాగూడెం మన్మంతు, పెద్దేటి నరేందర,గవ్వల రాజేందర్ మహేందర్,అంజయ్య,శివానంద్ పెద్ద గొల్ల శీను, నవీన్,మాట్లాడుతూ, మల్లన్న స్వామి ఆశీస్సులతో గ్రామంలో శాంతి,ఐక్యత,అభివృద్ధి కలగాలని ప్రార్థించారు. గ్రామ ప్రజలు అందరూ కలిసి ఇలాంటి పండుగలను ఘనంగా నిర్వహించడం గ్రామ ఐక్యతకు నిదర్శనమని పేర్కొన్నారు. పండుగలో భాగంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించి భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు. దూర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్,ఉప సర్పంచ్,వార్డు సభ్యులు,గ్రామ పెద్దలు,యువకులు,మహిళలు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మొత్తం మీద కుమ్మరిగూడ గ్రామంలో నిర్వహించిన మల్లన్న బోనాలు భక్తి శ్రద్ధల మధ్య అత్యంత వైభవంగా జరిగాయి.



## పోచమ్మ గుడి నిర్మాణానికి శ్రీనివాస్ రెడ్డి రూ.50 వేల విరాళం

**కుత్బుల్లాపూర్,మార్చి 15 (ప్రజాక్షేత్రం):**

సూరారం డివిజన్ పరిధిలోని శివాలయ నగర్‌లో పోచమ్మ గుడి నూతన ఆలయ నిర్మాణానికి స్థానిక నాయకులు, ప్రజలు సహకారం అందిస్తున్నారు. ఈ నేపథ్యంలో 129వ డివిజన్ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, విశ్వకర్మ కాలనీ అధ్యక్షులు కే. శ్రీనివాస్ రెడ్డి ఆలయ నిర్మాణానికి తనవంతు సహాయంగా రూ.50,000 విరాళాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రాంతంలో ఆధ్యాత్మిక వాతావరణం పెంపొందించడానికి ఆలయాలు కీలక పాత్ర పోషిస్తాయని, ఆలయ నిర్మాణానికి సహకరించడం ఆనందంగా ఉందని తెలిపారు. స్థానికులు కూడా ఆయన సేవా భావాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్ గౌడ్, అశోక్ గౌడ్,గోపాల్ నాయక్, నాగరాజ్,ఎస్. వెంకట్రాములు, మధుసూదన్ రెడ్డి,సందీప్ తదితరులు పాల్గొన్నారు.అలాగే శివాలయ నగర్ బస్తివాసులు, మహిళలు,పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.



# ముచ్చటగా మూడోసారి పత్రికల్లోకి అక్రమ షెడ్ నిర్మాణం...
# స్పందించని టౌన్ ప్లానింగ్”

- **అక్రమ షెడ్డు పెరుగుతోంది... అధికారుల స్పందన కనిపించడం లేదు”**
- **“జీరో పర్మిషన్ షెడ్డు... నియంత్రించలేని టౌన్ ప్లానింగ్?”**

**కుత్బుల్లాపూర్,మార్చి 15 (ప్రజాక్షేత్రం):**

దుండిగల్ సర్కిల్ పరిధిలోని బహదూర్‌పల్లి టెక్ మహీంద్రా ఎదురుగా జీరో పర్మిషన్‌తో నిర్మిస్తున్న భారీ షెడ్డు వ్యవహారం మూడోసారి పత్రికల్లోకి వచ్చినప్పటికీ సంబంధిత టౌన్ ప్లానింగ్ అధికారి ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం తీవ్ర చర్చకు దారితీస్తోంది. ఈ అక్రమ నిర్మాణంపై ఇప్పటికే రెండుసార్లు వార్త కథనాలు వెలువడినా కూడా అధికారులు కేవలం “చర్యలు తీసుకుంటాం” అనే మాటలకే పరిమితం అయ్యారని ఆరోపణలు గట్టిగా వినిపిస్తున్నాయి. ఇదే సమయంలో షెడ్డు నిర్మాణం మాత్రం వేగంగా సాగి ప్రస్తుతం పూర్తికి చేరువలో ఉండటం అధికారుల పనితీరుపై ప్రశ్నలు లేవనెత్తుతోంది.

**అధికారికి కనిపించలేదా?.. లేక చూడనట్టే వదిలేశారా?**

సర్కిల్ పరిధిలోనే, బహదూర్ పల్లి టెక్ మహేంద్ర ఆపోజిట్ లో షెడ్ నిర్మాణం జరుగుతున్నప్పటికీ ఇప్పటివరకు కఠిన చర్యలు తీసుకోకపోవడం ఆశ్చర్యానికి గురిచేస్తోంది. అక్రమ నిర్మాణాలను అడ్డుకోవాల్సిన బాధ్యత ఉన్న టౌన్ ప్లానింగ్ ACP అధికారి ఈ వ్యవహారాన్ని




ఎందుకు పట్టించుకోవడం లేదన్నది స్థానికంగా చర్చనీయాంశంగా మారింది.

**నోటీసులు ఇచ్చారా?..వివరాలు ఎందుకు బయటపెట్టడం లేదు?**

ఈ నిర్మాణంపై ఇప్పటివరకు ఎన్ని నోటీసులు జారీ చేశారన్న ప్రశ్నలకు కూడా స్పష్టత ఇవ్వలేకపోవడం అనుమానాలకు తావిస్తోంది. ఒకవేళ నోటీసులు ఇచ్చి ఉంటే వాటి వివరాలను ప్రజలకు, మీడియాకు వెల్లడించడంలో ఆలస్యం ఎందుకన్న ప్రశ్నలు వినిపిస్తున్నాయి.

**అధికారుల నిర్లక్ష్యమా?.. లేక మరేదైనా కారణమా?**

అక్రమ నిర్మాణం జరుగుతుందన్న విషయం అందరికీ తెలిసినా ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం అధికారుల పనితీరుపై అనేక అనుమానాలకు దారితీస్తోంది. అక్రమ నిర్మాణాలను అడ్డుకోవాల్సిన వ్యవస్థే మౌనం పాటిస్తే ప్రజలు ఎవరిని ఆశ్రయించాలన్న ప్రశ్నలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా టౌన్ ప్లానింగ్ అధికారులు స్పందించి ఈ అక్రమ నిర్మాణంపై చర్యలు తీసుకుంటారా లేదా అన్నది వేచి చూడాల్సి ఉంది.






## గుంతల గుట్టగా మారిన దూలపల్లి–జీడిమెట్ల ఇండస్ట్రియల్ రోడ్

- **ప్రభుత్వానికి పన్నులు... ప్రజలకు గుంతల రహదారులే?**
- **రోడ్డు దుస్థితిపై ఎంపీ ఈటెలను ఆశ్రయించిన స్థానికులు**

**కుత్బుల్లాపూర్,మార్చి 15 (ప్రజాక్షేత్రం):**

దూలపల్లిపరిశ్రమలు ఉన్న ప్రాంతం అయినప్పటికీ ప్రాథమిక సౌకర్యాలు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొంటూ దూలపల్లి ఎన్టీఆర్ స్టాచ్యూ నుండి జీడిమెట్ల ఫేస్ వరకు వెళ్లే ఇండస్ట్రియల్ మెయిన్ రోడ్డును వెంటనే అభివృద్ధి చేయాలని జెకె శేఖర్ యాదవ్ ఆధ్వర్యంలో ప్రతినిధుల బృందం ఎంపీ ఈటెల రాజేందర్‌ను వారి నివాసంలో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత సంవత్సరం నుంచి ఈ రహదారి గుంతలతో తీవ్రంగా దెబ్బతిన్నదని, రోజూ వందలాది వాహనాలు రాకపోకలు సాగించే ఈ రహదారి ప్రమాదాలకు కేంద్రంగా మారిందని తెలిపారు. రోడ్డుపై నడవడానికి కూడా ప్రజలు భయపడే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే ఈ రహదారికి అనుసంధానంగా ప్రశాంత్ నగర్‌కు వెళ్లే ఇండస్ట్రియల్ రోడ్డులో ఉన్న లింక్ రోడ్లను కూడా అభివృద్ధి చేయాలని కోరారు. ప్రాంతంలోని పరిశ్రమలు ప్రభుత్వానికి లక్షలాది రూపాయల హౌస్ టాక్స్, జీఎస్టీ చెల్లిస్తున్నప్పటికీ తగిన మౌలిక వసతులు అందడం లేదని తెలిపారు. అందువల్ల వెంటనే జోనల్ కమిషనర్ ద్వారా రోడ్డు మరమ్మతులు, డ్రైనేజీ వ్యవస్థకు మంజూరు ఇవ్వాలని ఎంపీ ఈటెల రాజేందర్‌ను కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర మున్సిపల్ సెల్ కోకన్వీనర్ రావుల శేషగిరి, జిల్లా ప్రధాన కార్యదర్శి గిరి వర్ధన్ రెడ్డి,జిల్లా ఉపాధ్యక్షులు గరిగె శేఖర్ ముదిరాజ్,డివిజన్ అధ్యక్షులు కట్ట కుమార్,శ్రీహరి,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



## కుషాయిగూడ పిహెచ్‌సీలో సమస్యల పరంపర

- **ప్రాథమిక సౌకర్యాల కోసం గర్భిణీల వేచి చూపులు**
- **స్కానింగ్ ప్రింట్, బాత్రూమ్ సమస్యలతో గర్భిణీల అవస్థలు**

**కుషాయిగూడ,మార్చి 15 (ప్రజాక్షేత్రం):**

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని కాప్రా సర్కిల్ పరిధిలో ఉన్న కుషాయిగూడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భిణీ స్త్రీలు పలు సమస్యలను ఎదుర్కొంటున్నారు. ఆసుపత్రిలో స్కానింగ్ పరీక్షలు నిర్వహిస్తున్నప్పటికీ, స్కానింగ్ అనంతరం బిడ్డ ఫోటో లేదా వివరాలు ఉండే ప్రింట్ ఇవ్వడం లేదని గర్భిణీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సాధారణంగా స్కానింగ్ చేసిన తర్వాత బిడ్డ పరిస్థితి ఎలా ఉందో తెలుసుకునేందుకు ప్రింట్ ఇవ్వాల్సి ఉంటుందని, అయితే ఇక్కడ ఆ సౌకర్యం లేకపోవడంతో నిరాశ చెందుతున్నామని వారు తెలిపారు. కొంతమంది గర్భిణీలు ప్రైవేట్ స్కాన్ సెంటర్లకు వెళ్లి ప్రింట్లు తీసుకోవాల్సి వస్తోందని, దాంతో అదనపు ఖర్చు పడుతోందని చెప్పారు. అదే విధంగా స్కానింగ్ పూర్తైన తర్వాత వాష్‌రూమ్‌కు వెళ్లాల్సి వచ్చినప్పుడు ఆసుపత్రిలో సరైన బాత్రూమ్ సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని గర్భిణీలు పేర్కొన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో అవసరమైన అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉండేలా చూడాలని స్థానికులు కోరుతున్నారు. స్కానింగ్ యంత్రానికి సంబంధించిన ప్రింటర్, పేపర్ సౌకర్యంతో పాటు బాత్రూమ్ సమస్యను కూడా అధికారులు త్వరగా పరిష్కరించాలని గర్భిణీలు విజ్ఞప్తి చేస్తున్నారు.






## రేపు ఎంపీడీవో కార్యాలయం ముందు జరిగే ధర్నాను జయప్రదం చేయండి

**సదాశివపేట్ టౌన్ మార్చి 15 (ప్రజాక్షేత్రం):**

ఉపాధి కూలీల సమస్యలను పరిష్కరించాలి. సి పి ఎం సదాశివపేట ఏరియా కార్యదర్శి వి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ సదాశివపేట మండలంలో ఉన్న ఉపాధి కూలీల సమస్యలను పరిష్కరించాలని వార వారం ఉపాధి కూలీలకు పేమెంట్ ఇవ్వాలని, పని ప్రదేశంలో వారికి కనీస సౌకర్యాలు కల్పించాలని విబిజి రాంజీ MGNREGA చట్టాన్ని రద్దు చేయాలని రేపు సోమవారం రోజు ఎంపీడీవో కార్యాలయం ముందు జరిగే ధర్నాలో ఉపాధి కూలీలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని సిపిఎం సదాశివపేట ఏరియా కార్యదర్శి v ప్రవీణ్ కుమార్ ఉపాధి కూలీలకు పిలుపునిచ్చారు.. ఈరోజు సదాశివపేట మండలంలోని వివిధ గ్రామాల్లో పర్యటన చేయడం జరిగింది. ఈ సందర్భంగా v ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ అనేక గ్రామాల్లో ఉపాధి కూలీ పనులు ప్రారంభం అయి రెండు నెలలు అవుతున్న ఇప్పటివరకు కూలి రాలేదు అన్నారు. సకాలంలో కూలి రాకపోతే వారు ఏ విధంగా జీవనం సాగించాలని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఎర్రటి ఎండలో ఉపాధి కూలీలు పనిచేస్తున్నారు పని ప్రదేశంలో ఎలాంటి సౌకర్యాలు లేవు అని ఆయన అన్నారు త్రాగడానికి మంచినీరు ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు మెడికల్ కిట్లు టెంట్లు ఉండాలని చట్టంలో ఉన్న ఎందుకు ఏర్పాటు చేయడం లేదు అధికారులు సమాధానం చెప్పాలన్నారు. ఉపాధి కూలీలకు పని ప్రదేశంలో పని ప్రదేశంలో అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు పని ముట్లు ఇంతవరకు ఇవ్వడం లేదు ఉపాధి కూలికి రెండుసార్లు ఫోటో క్యాప్చర్ చేయడం చాలా దుర్మార్గమన్నారు పేదవాడు కూలి కోసం పోతే వారిని దొంగలాగా సృష్టించడం ఎంత వరకు సమంజసమని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు తక్షణమే రెండుసార్లు ఫోటో క్యాప్చర్ విధానాన్ని రద్దు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బకాయి ఉన్న ఉపాధి కూలీలకు తక్షణమే పేమెంట్ ఇవ్వాలని ఇతర సమస్యలు పరిష్కరించాలని రేపు ఎంపీడీవో కార్యాలయం దగ్గర భారీ ధర్నా నిర్వహించడం జరుగుతుందని ఈ ధర్నాకు ఈ మండలంలో ఉన్న ఉపాధి కూలీలు అందరూ పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని అయినా పిలుపునిచ్చారు.

## ఏజేఆర్ ఫౌండేషన్ సహకారంతో ఆర్థిక సహాయం అందజేత

**వలిగొండ మార్చి 15(ప్రజాక్షేత్రం):**

భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని ప్రొద్దుటూరు గ్రామానికి చెందిన జింక జంగమ్మ గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ శనివారం రోజు మరణించినది. సమాచారం తెలిసిన వెంటనే ఫౌండేషన్ సభ్యులు పూలమాలవేసి కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు ఏజేఆర్ ఫౌండేషన్ అధినేత బిఆర్ఎస్ జిల్లా నాయకులు ఎలిమినేటి జంగారెడ్డి సహకారంతో 5,000/రూపాయలు అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవంలో కిరణ్ రెడ్డి

**వలిగొండ మార్చి 15(ప్రజాక్షేత్రం):**

భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రం మొగిలిపాక గ్రామంలో శ్రీ మల్లిఖార్జున స్వామి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న ముఖ్యఅతిథి గ్రామ అభివృద్ధి ప్రదాత,శ్రీ మత్స్యగిరి గుట్ట లక్ష్మీ నరసింహాస్వామి దేవస్థానం మాజీ చైర్మన్ ముద్దసాని కిరణ్ రెడ్డి , గ్రామ సర్పంచ్ జడిగె బుచ్చయ్య,గ్రామ మాజీ సర్పంచ్ ముద్దసాని శశికళ రెడ్డి,గ్రామశాఖ అధ్యక్షులు బీమనబోయిన బిక్షపతి,మల్లికార్జున దేవస్థాన చైర్మన్ గంట హరిక్రిష్ణ,మాజీ ఉపసర్పంచ్ బీమనబోయిన నర్సింహా,వార్డు సభ్యులు గంట భాస్కర్,పబ్బు వెంకటేష్,పబ్బు శిరీష బాలక్రిష్ణ,ఆలయ వైస్ ఛైర్మన్ సత్యరాములు, జడిగే మల్లయ్య,జడిగే మహేష్,బీమనబోయిన మచ్చేందర్,సింగం మహేష్,జడిగే స్వామి, రాపోతుల శ్రీకాంత్,సింగం నిఖిల్ మరియు యాదవ సంఘం సభ్యులు పాల్గొన్నారు.



## నయాబ్ వెంచర్ అధినేత డాక్టర్ వాజిద్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ ధావత్

**సధాశివపెట్ టౌన్ మార్చి 15. (ప్రజాక్షేత్రం)**

సదాశివపేట పరిధిలోని మజీద్ అన్వర్ సాహ నయాబ్ కాలనీలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డాక్టర్ శ్రీనివాస్ ను ఆహ్వానించారు. ఈ సందర్భంగా డాక్టర్ వాజిద్ మాట్లాడుతూ రంజాన్ మాసం ముస్లింలకు అతి పవిత్రమైనదని, అంతేగాక హిందూ ముస్లింలు భాయి భాయ్ గా కలిసి ఉండాలని అలయ్ భాలాయ్ తో ఉద్దేశంతోనే ఈ ఇఫ్తార్ విందులు ఒకరి కొకరు ఇచ్చుకోవడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరి పైన అల్లా ద్వారా ఉపవాసం ముగించి ఆశీర్వాదాలు పంచుకోండి ఆ అల్లాహ ఆశీస్సులు ఉండాలని కోరుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నవాబ్, అంజిరెడ్డి,నాగరాజ్,మంగలి రాజు తదితరులు పాల్గొన్నారు.





## కార్యకర్తలను పరామర్శించిన మాజీ ఎంపీ బీబీ పాటిల్

**కామారెడ్డి జిల్లా మార్చి 15 (ప్రజాక్షేత్రం):** కామారెడ్డి జిల్లా బాన్సువాడ పట్టణంలో ఇటీవల జరిగిన సంఘటనల నేపథ్యంలో బీజేపీ నాయకులు, హిందూ యువకులను అక్రమంగా అరెస్టు చేసి జైలుకు పంపిన విషయమై పార్టీ అధిష్టానం బెయిల్ కొరకు ప్రయత్నించి, బెయిల్ పై విడుదలైన పార్టీ కార్యకర్తలను ఆదివారం మాజీ ఎంపీ బీబీ పాటిల్ కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా జరిగిన సంఘటనకు సంబంధించిన పూర్తి వివరాలను తెలుసు కొని వారికి మనోధైర్యాన్ని కల్పించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధర్మం కోసం పాటుపడే వారికి ఇటువంటి పరీక్షలు ఎదురవుతాయని అన్నారు.ఈ కార్యకర్తలు ఎలాంటి భయపడకుండా ధైర్యంగా ముందుకు సాగుతూ సమాజానికి న్యాయం జరిగేలా కృషి చేయాలని సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాటం చేస్తే ప్రజలు తప్పకుండా గుర్తుంచుకుంటారని తెలిపారు. కార్యకర్తలు పార్టీ సిద్ధాంతాలను కాపాడుతూ ప్రజల కోసం సేవ చేయాలని, పార్టీ ఎల్లప్పుడూ కార్యకర్తలకు అండగా ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కోణాల గంగారెడ్డి,పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పోతుల బోగుడ శ్రీనివాసరెడ్డి,రాష్ట్ర అధికార ప్రతినిధి ఇంద్రసేనారెడ్డి,జిల్లా కార్యదర్శి శంకర్ గౌడ్,నాయకులు కోనేరు శశాంక్,బాన్సువాడ మున్సిపల్ కౌన్సిలర్ గజ్జల మహేష్ జిల్లా కౌన్సిల్ సభ్యులు తుప్తి శివ ప్రసాద్,మాజీ అసెంబ్లీ కన్వీనర్ గుడుగుట్ల శ్రీనివాస్ రుద్రూర్ మండల అధ్యక్షులు హరి బీర్కూరు మండల అధ్యక్షులు సాయికిరణ్ పాశం భాస్కర్ రెడ్డి చీకట్ల రాజు కొండని గంగారం అర్సపల్లి సాయిరెడ్డి, మోహన్ రెడ్డి,సున్నం సాయిలు పార్టీ కార్యకర్తలు,హిందూ యువకులు తదితరులు పాల్గొన్నారు.

## హేమాద్రి శ్రీ వేంకటేశ్వర స్వామి దర్శించిన మంత్రి సీతక్క

**ఘట్‌కేసర్,మార్చి 15(ప్రజాక్షేత్రం):** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని ఘట్‌కేసర్ మండలం రాంపల్లిదాయర వెంకులోని గుట్ట హేమాద్రి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి ధనసరి సీతక్క దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న మంత్రికి ఆలయ అర్చకులు వేద మంత్రోచ్చారణల మధ్య పూర్ణకుంభం తోఘనంగాస్వాగతం పలికారు.అనంతరం స్వామి వారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. స్వామివారి ఆశీస్సులు స్వీకరించిన అనంతరం మంత్రి ఆలయ ప్రాంగణాన్ని పరిశీలించి దేవస్థాన అభివృద్ధి, భక్తులకు అందిస్తున్న సౌకర్యాలు, ఆలయానికి వచ్చే భక్తుల సంఖ్య వంటి అంశాలపై అర్చకులు, స్థానిక బాధ్యులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ఆలయ అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై కూడా సూచనలు చేశారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు మంత్రిని కలిసి ఆలయానికి సంబంధించిన కొన్ని సమస్యలను వివరించారు.కార్యక్రమంలో స్థానిక నాయకులు, గ్రామస్తులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





## మహిళల కోసం ఉచిత క్యాన్సర్ వైద్య శిబిరం

**చర్లపల్లి,మార్చి 15(ప్రజాక్షేత్రం):** ఉప్పల్ నియోజకవర్గం కాప్రా సర్కిల్ పరిధిలోని చర్లపల్లి డివిజన్ పరిధిలోని ఐజీ కాలనీలో మహిళల కోసం ఉచిత క్యాన్సర్ వైద్య శిబిరం నిర్వహించారు. బొంతు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ శిబిరాన్ని చర్లపల్లి డివిజన్ మాజీ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ ప్రారంభించారు. ఈసందర్భంగాఆమెమాట్లాడుతూమహిళల ఆరోగ్య పరిరక్షణలో ముందస్తు పరీక్షలు కీలకమని పేర్కొన్నారు. మెడికవర్ ఆసుపత్రి సహకారంతో నిర్వహించిన ఈ శిబిరంలో రొమ్ము క్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్ వంటి వ్యాధులపై మహిళలకు అవగాహన కల్పిస్తూ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించడం ప్రయోజనకరమని అన్నారు. మహిళలు తమ ఆరోగ్యం పై శ్రద్ధ చూపించి ఇలాంటి వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ శిబిరంలో సుమారు 120 మంది మహిళలకు క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కె.సీతారాం రెడ్డి,ప్రభు గౌడ్,గోపాల్ యాదవ్, ప్రకాష్‌రెడ్డి,భాను తదితరులు పాల్గొన్నారు.స్థానిక మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై శిబిరాన్ని సద్వినియోగం చేసుకున్నారు.







# గ్రామ పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్య రక్షణ.

- **ఎన్ఎస్ఎస్ విద్యార్థుల శ్రమదానానికి రాష్ట్ర క్రీడా ప్రాధికాధా సంస్థ చైర్మన్ శివసేన రెడ్డి అభినందన**
- **70 టీషర్ట్లు అందిస్తామని హామీ.**

**వనపర్తి,మార్చి 15 (ప్రజాక్షేత్రం):** గ్రామాల అభివృద్ధి, పరిశుభ్రతతోనే రాష్ట్రం ప్రగతి సాధిస్తుందని రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కె శివసేన రెడ్డి అన్నారు. ఆదివారం వనపర్తి మండలం పెద్దగూడెం గ్రామంలో ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థులు ఎన్ఎస్ఎస్ (నేషనల్ సర్వీస్ స్కీమ్) ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రమదాన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి రోడ్లను శుభ్రపరిచారు. ఈ సందర్భంగా శివసేన రెడ్డి మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి జరిగితేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని గ్రామ ప్రజలను ఉద్దేశించి తెలిపారు. ముఖ్యంగా వేసవికాలంలో ప్రతి నీటి చుక్కను సక్రమంగా వినియోగించుకోవాలని, నీటిని వృథా చేయకుండా జాగ్రత్త పడాలని సూచించారు. గ్రామంలోని రోడ్లు, పాఠశాలలు, దేవాలయాలు, కాలనీలలో పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టిన ఎన్ఎస్ఎస్ విద్యార్థులను, బృందాన్ని అభినందించారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ బృందం సభ్యులు లోగోతో కూడిన టీషర్ట్లు కావాలని కోరగా వెంటనే స్పందించిన శివసేన రెడ్డి 70 టీషర్ట్లు అందిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం గ్రామంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇల్లును ప్రారంభించారు. లబ్ధిదారులు ఎద్దుల బాలకృష్ణ, శిరీషలకు పట్టు వస్త్రాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.




ఇల్లు లేని నిరుపేదలందరికీ రాష్ట్ర ప్రభుత్వం వారి కలను నెరవేర్చే దిశగా కృషి చేస్తోందని చెప్పారు.రాష్ట్రంలో ఎవ్వరూ ఇల్లు లేని నిరుపేదలుగా మిగలకుండా చూడాలన్న లక్ష్యంతో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజాపాలన దిశగా పనిచేస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పుల్లారెడ్డి, సర్పంచ్ పుష్పలత శివకుమార్, ఉపసర్పంచ్ పోల్లికమ్మ,మాజీ సర్పంచ్ కొండన్న,నాయకులు శేఖర్ రెడ్డి,విష్ణువర్ధన్ రెడ్డి, భాస్కర్ రెడ్డి,ఉండాల రాములు, రొయ్యల శివయ్య తదితరులు పాల్గొన్నారు.

## టాక్సీ వాలా నిర్లక్ష్యం... ట్రాఫిక్ పోలీసుల నిర్లక్ష్యమేనా?

- **మొయినాబాద్ – చేవెళ్ల రోడ్డుపై తుఫాన్ వెనుక స్టెప్నీ టైర్‌పై కూర్చుని ప్రయాణించిన వ్యక్తి**

**మొయినాబాద్ మార్చి 15(ప్రజాక్షేత్రం):** మొయినాబాద్ నుంచి చేవెళ్ల వెళ్లే రహదారిపై టాక్సీ డ్రైవర్ నిర్లక్ష్యంగా ప్రయాణికులను తీసుకెళ్తూ వారి ప్రాణాలతో చెలగాటం ఆడిన ఘటన స్థానికులను ఆశ్చర్యానికి గురిచేసింది. AP 28 Y 9348 నంబర్ గల తుఫాన్ వాహనం అధికంగా ప్రయాణికులను ఎక్కించుకుని రోడ్డుపై ప్రమాదకరంగా ప్రయాణిస్తున్న దృశ్యం కనిపించింది. అంతేకాకుండా వాహనం వెనుక భాగంలో ఉన్న స్టెప్నీ టైర్‌పై ఒక ప్రయాణికుడు కూర్చుని ప్రయాణించడం మరింత ఆందోళన కలిగించింది. రద్దీగా ఉన్న రహదారిపై ఇలాంటి ప్రమాదకరంగా ప్రయాణించడం ఎప్పుడైనా పెద్ద ప్రమాదానికి దారితీసే అవకాశం ఉందని స్థానికులు చెబుతున్నారు.




ఇలాంటి ఘటనలు జరుగుతున్నప్పటికీ ట్రాఫిక్ పోలీసులు మాత్రం పట్టించుకోకపోవడం పై ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ప్రధాన రహదారులపై పర్యవేక్షణ లేకపోవడం వల్లే టాక్సీలు, ప్రైవేట్ వాహనాలు నియమాలు ఉల్లంఘిస్తూ ప్రయాణికుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నాయని విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఇలాంటి ప్రమాదకర ప్రయాణాలపై ట్రాఫిక్ పోలీసులు వెంటనే స్పందించి కఠిన చర్యలు తీసుకోవాలని, లేకపోతే ఎప్పుడైనా పెద్ద ప్రమాదం జరిగే అవకాశం ఉందని స్థానికులు హెచ్చరిస్తున్నారు.

## వలిగొండ సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం

- **బైక్‌పై ప్రయాణిస్తున్న ఇద్దరు మృతి**

**వలిగొండ మార్చి 15(ప్రజాక్షేత్రం):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం సాయంత్రం సుమారు 5.30 గంటల సమయంలో వలిగొండ పోలీస్ స్టేషన్ పరిధిలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. బాధితులు తొర్రూర్ నుండి వలిగొండ వైపు TS09FN6680 నంబర్ గల మోటార్ సైకిల్‌పై ప్రయాణిస్తుండగా, వలిగొండ నుండి తొర్రూర్ వైపు వెళ్తున్న AP07TG 5418 నంబర్ గల అశోక్ లేలాండ్ లారీ ఎదురుగా ఢీకొట్టింది. ఈ ప్రమాదం వలిగొండ మండలం ఆరోర్ గ్రామ శివారులోని వలిగొండ- తొర్రూర్ రహదారిపై జరిగింది. ఈ ఘటనలో బైక్ రైడర్ అనురాగ్ రాయ్ (వయసు 28), తండ్రి రతన్ రాయ్, నివాసం: హౌస్ నం. 84369/2/3, స్వరాజ్ నగర్, బోరబండ, హైదరాబాద్, అలాగే ఆయనతో పాటు ప్రయాణిస్తున్న పిలియన్ రైడర్ ఇద్దరూ అక్కడికక్కడే మృతి చెందారు. ప్రమాదానికి సంబంధించిన వివరాలపై వలిగొండ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.



## ట్రాఫిక్ సమస్య పరిష్కరించడమే మా లక్ష్యం

- **ట్రాఫిక్ ఎస్సై పవన్ కుమార్**

**చీరాల,మార్చి 15 (ప్రజాక్షేత్రం):** చీరాల పట్టణంలో మున్సిపల్ కార్యాలయం నుండి బస్టాండ్ వరకు ప్రతిరోజు సాయంత్రం 7 గంటల తర్వాత తీవ్ర ట్రాఫిక్ సమస్య నెలకొనేది. ముఖ్యంగా ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులు రోడ్డుపై ప్రయాణికుల కోసం నిలిపివేయడం వల్ల వాహనదారులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనేవారు. అత్యవసర పరిస్థితుల్లో కూడా ప్రయాణం కష్టంగా మారేది. ఈ సమస్యపై ప్రజలు పోలీసులకు ఫిర్యాదు చేయగా ట్రాఫిక్ పోలీసులు వెంటనే స్పందించి చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్సై పవన్ కుమార్ మాట్లాడుతూ, చీరాల డీఎస్పీ మోయిన్ ఆదేశాల మేరకు, టౌన్ సీఐ సుబ్బారావు సూచనలతో టౌన్ ప్లానింగ్ అధికారులతో కలిసి పట్టణంలో పర్యటించి సమస్యపై అధ్యయనం చేశామని తెలిపారు. ట్రాఫిక్ సమస్యకు ప్రధాన కారణం రోడ్డుపై నిలిపే ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులేనని గుర్తించినట్లు చెప్పారు. ఈ నేపథ్యంలో కొన్ని బస్సులను టిటిడి కళ్యాణ మండపం ఎదురుగా ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పార్కింగ్ ప్రాంతానికి మార్చినట్లు వెల్లడించారు. ప్రైవేట్ ట్రావెల్స్ నిర్వాహకులకు ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా ఉండేలా కఠినంగా సూచనలు చేసినట్లు తెలిపారు. నియమాలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజల క్షేమమే పోలీసుల ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ట్రాఫిక్ సమస్యకు పరిష్కారం చూపిన పోలీసులకు పట్టణ వాహనదారులు,ప్రజలు అభినందనలు తెలిపారు.




## స్రీనిధియన్స్ "వాక్ ఫర్ ఏ కాజ్"

- **నెక్లెస్ రోడ్‌లో నిర్వహణ**

**హైదరాబాద్, మార్చి 15 (ప్రజాక్షేత్రం):** చిన్నారుల విద్యాభివృద్ధి మరియు సంతోషకరమైన బాల్యాన్ని ప్రోత్సహించే లక్ష్యంతో పనిచేస్తున్న విద్యార్థుల ఆధ్వర్యంలోని స్వచ్ఛంద సంస్థ బచ్పన్ ప్రయాస్ ఆధ్వర్యంలో "స్రీనిధియన్స్ వాక్ ఫర్ ఏ కాజ్" కార్యక్రమం ఆదివారం ఉదయం హైదరాబాద్‌లోని సంజీవయ్య పార్క్ మరియు నెక్లెస్ రోడ్ ప్రాంతంలో నిర్వహించారు. ఉదయం 6.30 గంటలకు ప్రారంభమైన ఈ కార్యక్రమంలో విద్యార్థులు, వాలంటీర్లు ఉత్సాహంగా పాల్గొన్నారు. గ్రామీణ ప్రాంతాల ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పిల్లల విద్యాభివృద్ధికి తోడ్పడే లక్ష్యంతో బచ్పన్ ప్రయాస్ పలు కార్యక్రమాలు చేపడుతోంది. ప్రతి చిన్నారికి విద్యా అవకాశాలు అందాలని, ఆనందకరమైన బాల్యం కలగాలని సంస్థ లక్ష్యంగా పెట్టుకుంది. ఈ వాక్ ఫర్ ఏ కాజ్ కార్యక్రమం ద్వారా సేకరించిన విరాళాలను పలు సామాజిక కార్యక్రమాలకు వినియోగించనున్నారు. ఇందులో భాగంగా ప్రాజెక్ట్ వికాస్రా ద్వారా గ్రామీణ ప్రభుత్వ పాఠశాలలకు వాటర్ ప్యూరిఫైయర్లను అందించడం, ప్రాజెక్ట్ పునర్నిర్మాణ్ ద్వారా బాలికల కోసం పాఠశాలల్లో శౌచాలయాల పునర్నిర్మాణం, అలాగే ప్రాజెక్ట్ డిజి విజ్ఞాన్ ద్వారా డిజిటల్ విద్యకు సహకరించే ప్రొజెక్టర్లను ప్రభుత్వ పాఠశాలలకు అందించడం వంటి కార్యక్రమాలు ఉన్నాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన విశ్వ కార్తికేయ విద్యార్థుల సేవాభావాన్ని ప్రశంసించారు. యువత సామాజిక సేవా కార్యక్రమాల్లో ముందుకు రావాలని ఆయన ప్రోత్సహించారు. ఒక చిన్న అడుగు కూడా పెద్ద మార్పుకు దారితీస్తుందనే సందేశాన్ని ఈ వాక్ కార్యక్రమం ద్వారా పాల్గొన్న వారికి అందించారు.



Printed, Published and Owner by K PRAVEEN KUMAR, Printed at M R Publications, A-20,Vambay Colony, Upparpally, Ranga Reddy (Dist), Hyderabad, Telangana 500048. Published at H.NO. 2-50 Shankar pally, Ranga Reddy, Hyderabad, Telangana 501203. Editor: KPRAVEEN KUMAR. Phone number 9177920459, email id: prajakshetram1@gmail.com, https://prajakshetram.in, PRGI NO. TGTEL/26/A2094